KR TV

# మన క్రాంతి

ఇది వాస్తవ పత్రిక...

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

సంపుటి: 02 సంచిక 99 | శుక్రవారం 27 మార్చి 2026 | ఎడిటర్ : సందెపల్లి క్రాంతి కుమార్ | పేజీలు: 8 వెల: 3 రూ/-

## నేటి మాట

పిరికితనం మనిషిని నిర్వీర్యుడ్ని చేస్తుంది, ఆత్మవిశ్వాసం మనిషిని విజయపథం వైపు నడిపిస్తుంది



-స్వామి వివేకానంద

## బీజేపీ, ఈసీ కలిసి ఓటు హక్కును లాగేసుకుంటున్నాయి

- ఈసీపై నమ్మకం దెబ్బతింటోందని వ్యాఖ్య
- ఎన్నికల ప్రక్రియలో అన్యాయం అంటూ ఆరోపణ
- ఎన్ఆర్సీపై భయాందోళనలు వ్యక్తం
- వోటర్ల పేర్లు తొలగింపుపై ఆగ్రహం
- ప్రజలే నా బలం: మమతా బెనర్జీ




## హైదరాబాద్‌లో గ్యాస్ సిలిండర్లు ఎత్తుకెళ్లే యత్నం!


- షేక్‌పేటలో ఉద్రిక్తత
- సిబ్బంది అడ్డుకోవడంతో గొడవ
- తోపులాట.. ఉద్రిక్త పరిస్థితి
- పోలీసుల తక్షణ స్పందన
- గ్యాస్ కొరత లేదన్న ఏజెన్సీ
- అపోహలు నమ్మొద్దని సూచనలు




## ఆరోగ్యశ్రీలో విప్లవాత్మక మార్పులు

### 9.45 లక్షల మందికి ఉచిత వైద్యం

- ఆస్పత్రులకు పెరిగిన చెల్లింపులు
- బకాయిల తగ్గింపులో పురోగతి
- నెట్‌వర్క్ ఆస్పత్రుల పెరుగుదల
- గ్రామీణ ప్రాంతాలకు వైద్యం చేరువ




## తెలంగాణ ప్రజాప్రతినిధుల క్రీడా పండుగ

- గచ్చిబౌలిలో పోటీలు
- రెండు రోజుల స్పోర్ట్స్ ఈవెంట్
- వివిధ క్రీడలలో పోటీలు
- క్రీడా స్ఫూర్తి పెంపే లక్ష్యం
- అన్ని పార్టీల నేతల భాగస్వామ్యం




# దండకారణ్యంలో మిగిలింది మూడు దళాలే..!

## తెలంగాణ వాసి 'రూపి' దళంపైనే అందరి దృష్టి




**న్యూస్ డెస్క్, 26 మార్చి (క్రాంతి న్యూస్):** మావోయిస్టు దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ సభ్యుడు పాపారావు అలియాస్ సున్నం చంద్రయ్యతో పాటు మరో 17 మంది నిన్న బీజాపూర్ పోలీసుల ఎదుట లొంగిపోవడంతో.. ఇప్పుడు చర్చ అంతా అక్కడ ఇంకా ఎంతమంది ఉన్నారు? అందులో కీలక నేతలు ఎవరైనా ఉన్నారా? అనే అంశంపై మళ్లింది. ఛత్తీస్‌గఢ్ మీడియా వర్గాల అంచనా ప్రకారం.. ఇప్పటికీ దండకారణ్యంలో మూడు దళాలు ఇంకా యాక్టివ్‌గా ఉన్నట్లుగా భద్రతా బలగాలు గుర్తించాయి.

మాడ్-నార్త్ బస్తర్ సరిహద్దులో రూపి అలియాస్ రంగబోయిన భాగ్య (తెలంగాణ) దళం, బీజాపూర్-తెలంగాణ సరిహద్దుల్లో హేమ్లా బిచ్చా, సోఢీ కేశా దళాలు యాక్టివ్‌గా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ మూడు దళాల్లో కలిపి సుమారు 50 మంది వరకు మావోయిస్టులు ఉన్నారని సమాచారం. అదేవిధంగా 15 రోజుల క్రితం రూపి దళానికి, భద్రతా బలగాలకు మధ్య ఎదురుకాల్పులు జరిగినప్పటికీ, దళ సభ్యులంతా సురక్షితంగా తప్పించుకున్నట్లు తెలుస్తోంది.

పాపారావు ప్రభావంతో లొంగుబాట్లు పెరుగుతాయా?

ఈ మూడు దళాలు కూడా ఇప్పటివరకు పాపారావు నాయకత్వంపై నమ్మకంతో తమ కార్యకలాపాలు కొనసాగించాయి. అయితే ఇప్పుడు ఆయన లొంగిపోవడంతో, మిగిలిన వారు కూడా త్వరలోనే జనజీవన స్రవంతిలోకి వస్తారని పోలీసులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఎలాగైనా ఈ నెల 31 డెడ్‌లైన్ లోపు వీరిని లొంగిపోయేలా చేసేందుకు ముమ్మర ప్రయత్నాలు జరుగుతున్నాయి. పాపారావును ఇప్పటివరకు మీడియా ముందుకు ప్రవేశపెట్టకపోవడానికి ఇదే ప్రధాన కారణమని తెలుస్తోంది.


# టిప్పర్‌ను ఢీకొన్న ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు

## మంటల్లో 10 మంది సజీవదహనం!




**న్యూస్ డెస్క్, 26 మార్చి (క్రాంతి న్యూస్):** ఆంధ్రప్రదేశ్‌లోని మార్కాపురం జిల్లాలో గురువారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో 10 మంది ప్రయాణికులు సజీవదహనమయ్యారు.

## ట్రేండింగ్‌గా మారిన "ఎనర్జీ లాక్ డౌన్"




న్యూస్ డెస్క్, 26 మార్చి (క్రాంతి న్యూస్): ఇజ్రాయెల్, అమెరికా- ఇరాన్ యుద్ధం కారణంగా పశ్చిమ ఆసియా లో ఉద్రిక్త వాతావరణ నెలకొంది. ఈ యుద్ధ ఉద్రిక్తతలు ప్రపంచవ్యాప్తంగా ఇంధన సరఫరా వ్యవస్థలను అతలాకుతలం చేస్తున్నాయి.ముఖ్యంగా హార్ముజ్ జలసంధి వంటి కీలక రవాణా మార్గాలకు అంతరాయం కలుగుతుండటంతో అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధరలు ఆకాశాన్నంటుతున్నాయి.

# కౌలుదారులొచ్చి కాంగ్రెస్‌ను నాశనం చేసిండ్రు

## బీజేపీ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి హాట్ కామెంట్స్



**న్యూస్ డెస్క్, 26 మార్చి (క్రాంతి న్యూస్):** తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆర్మూర్ బీజేపీ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి మరోసారి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. గురువారం అసెంబ్లీ ఆవరణలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఉత్తర తెలంగాణలో కల్తీ కల్లు మరణాలు, గల్ఫ్ కార్మికుల సమస్యలు, ప్రభుత్వ పథకాలకు పెడుతున్న పేర్లపై దుమ్మెత్తిపోశారు. ఉత్తర తెలంగాణలో ఆల్ప్రాజోలం కల్తీ కల్లు వల్ల ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కల్తీ లేని ఉత్తర తెలంగాణను నిర్మించాలని డిమాండ్ చేస్తూనే.. మద్యం బ్రాండ్లలాగే ఇప్పసారాకు పింక్ లేబుల్ వంటి పేర్లు పెట్టి ప్రభుత్వమే సరఫరా చేయాలని ఎద్దేవా చేశారు.

ఇందిరమ్మ పేరుపై అభ్యంతరం..

ప్రతి పథకానికి మాజీ ప్రధాని ఇందిరా గాంధీ పేరు పెట్టడం ద్వారా ఆమెను అవమానించవద్దని రాకేష్ రెడ్డి హితవు పలికారు. సోషల్ మీడియాలో ఆమెపై వస్తున్న అభ్యంతరకర వీడియోలను ఖండించిన ఏకైక ఎమ్మెల్యేను తానేనని గుర్తు చేశారు. ప్రభుత్వ పథకాలకు తెలంగాణ అమరవీరుల పేర్లు, మాజీ సీఎంల పేర్లు మీకు దొరకడం లేదా అని ప్రశ్నించారు.

సోనియా గాంధీని బలిదేవత అన్న వ్యక్తే ఇప్పుడు కాంగ్రెస్ పార్టీలో సీఎం అయ్యారని కామెంట్ చేశారు. 40 ఏళ్లుగా పార్టీకి సేవ చేసిన జీవన్ రెడ్డి వంటి నేతలను అవమానిస్తూ బయటకు పంపుతున్నారని మండిపడ్డారు.కౌలుదారులు వచ్చి కాంగ్రెస్‌ను నాశనం చేస్తున్నారని.. రాజీనామా చేస్తున్న నేపథ్యంలో జీవన్ రెడ్డి మాటలకు ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. చనిపోయిన 120 మంది గల్ఫ్ కార్మికుల కుటుంబాలకు ఇంకా పరిహారం అందలేదని, వారు సచివాలయం చుట్టూ తిరుగుతున్నా ప్రభుత్వానికి కనికరం లేదని ధ్వజమెత్తారు. బడ్జెట్‌లో గల్ఫ్ సంక్షేమ నిధికి రూ.1000 కోట్లు కేటాయించాలని రాకేశ్ రెడ్డి డిమాండ్ చేశారు.

# నేడు అన్ని రాష్ట్రాల సీఎంలతో ప్రధాని మోదీ కీలక భేటీ

- పశ్చిమాసియా యుద్ధంపై సమీక్ష
- వీడియో కాన్ఫరెన్స్ ద్వారా చర్చలు
- ఇంధన సంక్షోభంపై కేంద్రం ఆందోళన
- చమురు ధరల పెరుగుదల ప్రభావం
- గల్ఫ్‌లో భారతీయుల భద్రతపై ఫోకస్
- హార్మూజ్ జలసంధిలో నౌకల చిక్కులు
- అఖిలపక్ష సమావేశంలో చర్చలు
- ఆర్థిక వ్యవస్థపై ప్రభావంపై సమీక్ష



**న్యూస్ డెస్క్, 26 మార్చి (క్రాంతి న్యూస్):** పశ్చిమాసియాలో కొనసాగుతోన్న యుద్ధం నేపథ్యంలో దేశంపై దాని ప్రభావం, పరిణామాలపై చర్చించేందుకు అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులతో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ శుక్రవారం సమావేశం కానున్నారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సీఎంలతో ప్రధాని మాట్లాడనున్నారు. పశ్చిమాసియా సంఘర్షణపై ప్రధాని మోదీ ఆందోళన వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. ఇప్పటికే ఈ అంశంపై ప్రధాని.. పార్లమెంట్ ఉభయ సభల్లోనూ మాట్లాడారు. కరోనా కాలం నాటి పరిస్థితులు ఎదురయ్యే అవకాశం ఉందని ఆయన వ్యాఖ్యానించారు. ముఖ్యమంత్రులతో ప్రధాని సమావేశం కానుండటంతో ఎటువంటి నిర్ణయాలు తీసుకుంటారు? ఏం సూచనలు చేస్తారనేది ఆసక్తికరంగా మారింది.

ఇరాన్, ఇజ్రాయెల్- అమెరికా యుద్ధంతో ప్రపంచవ్యాప్తంగా చమురు, గ్యాస్ సరఫరాపై ఆందోళనలు నెలకున్నాయి. ఇప్పటికే యుద్ధం కారణంగా చమురు ధరలు భారీగా పెరిగాయి. అయితే, దేశంలో సరిపడా చమురు, గ్యాస్ నిల్వలు ఉన్నట్టు ప్రభుత్వం ఇప్పటికే పలు సందర్భాల్లో స్పష్టత ఇచ్చిన విషయం తెలిసిందే. యుద్ధ పరిస్థితులు, దాని ప్రభావం గురించి బుధవారం కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన అఖిలపక్ష సమావేశం కూడా నిర్వహించారు. ఇంధన భద్రత విషయంలో ఆందోళన అవసరం లేదని ఈ సందర్భంగా కేంద్రం వివరించింది.

పశ్చిమాసియా యుద్ధంపై ప్రధాని నరేంద్ర మోదీ పార్లమెంట్‌లో మాట్లాడుతూ.. "యుద్ధం తీవ్రమైన ఇంధన సంక్షోభాన్ని సృష్టించింది... భారత్ కూడా ఈ పరిస్థితి ఆందోళనకరంగా మారింది. మన వాణిజ్య మార్గాలు ప్రభావితమవుతున్నాయి. పెట్రోల్, డీజిల్, గ్యాస్, ఎరువులు లాంటి అత్యవసర వస్తువుల సాధారణ సరఫరాకు ఆటంకం ఏర్పడింది. గల్ఫ్ దేశాల్లో దాదాపు కోటి మంది భారతీయులు ఉపాధి పొందుతున్నారు.వారి భద్రత, జీవనోపాధి భారత్‌కు ఆందోళన కలిగిస్తోంది. హర్మూజ్ జలసంధిలో అనేక నౌకలు చిక్కుకుపోయాయి. వాటిలో పెద్ద సంఖ్యలో భారతీయ సిబ్బంది ఉన్నారు. మిగతాది 2 లో..

## పీఎన్‌జీకి మారకపోతే ఎల్‌పీజీ సరఫరా బంద్ : ప్రభుత్వ ఉత్తర్వులు




**న్యూస్ డెస్క్, 26 మార్చి (క్రాంతి న్యూస్):** గ్యాస్ నెట్‌వర్క్ విస్తరణను పెంచడమే కాకుండా, ఎల్‌పీజీపై ఆధారపడటాన్ని తగ్గించే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం కీలక ఉత్తర్వులు జారీ చేసింది. కేంద్ర పెట్రోలియం మంత్రిత్వ శాఖ ఉత్తర్వుల ప్రకారం, పైప్ నేచురల్ గ్యాస్(పీఎన్‌జీ) కనెక్టివిటీ అందుబాటులో ఉన్న ప్రాంతాల్లో కనెక్షన్ తీసుకోని వారికి, ఎల్‌పీజీ సిలిండర్ల సరఫరా నిలిపేయనున్నట్లు స్పష్టం చేసింది.

## భారత జీడీపీ అంచనాలను పెంచిన ఎస్అండ్‌పీ




**న్యూస్ డెస్క్, 26 మార్చి (క్రాంతి న్యూస్):** ఈ ఏడాది ఏప్రిల్ నుంచి మొదలయ్యే 2026-27 ఆర్థిక సంవత్సరానికి భారత జీడీపీ వృద్ధి అంచనాను ఎస్అండ్‌పీ గ్లోబల్ రేటింగ్స్ పెంచింది.ప్రైవేట్ వినియోగం, పెట్టుబడులు, ఎగుమతుల మద్దతుతో వృద్ధి 7.1 శాతానికి పెరుగుతుందని బుధవారం ప్రకటనలో తెలిపింది.

మన క్రాంతి KR TV ఇది వాస్తవ పత్రిక...



# హైదరాబాద్‌లో గ్యాస్ సిలిండర్లు ఎత్తుకెళ్లే యత్నం!

న్యూస్ డెస్క్, 26 మార్చి (క్రాంతి న్యూస్): హైదరాబాద్‌లో ఇప్పటికే పెట్రోల్ బంకుల వద్ద నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులు ఇప్పుడు ఎల్‌పీజీ గ్యాస్ ఏజెన్సీలకు కూడా పాకడంతో తీవ్ర ఆందోళన నెలకొంది. హైదరాబాద్‌లోని షేక్‌పేట ప్రాంతంలో కొంతమంది వ్యక్తులు ఓ గ్యాస్ ఏజెన్సీ వద్ద ఆటోలో తీసుకువెళ్లడానికి సిద్ధంగా ఉన్న ఎల్‌పీజీ గ్యాస్ సిలిండర్లను ఎత్తుకెళ్లే ప్రయత్నం చేయడంతో ఉద్రిక్తత పరిస్థితులు నెలకొంది. అయితే సిబ్బంది అడ్డుకోవడంతో ఇరువర్గాల మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. కొంతసేపు తోపులాట కూడా చోటుచేసుకున్నట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. ఘటన గురించి సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు అక్కడికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు.

గ్యాస్ ఏజెన్సీ ప్రతినిధులు మాట్లాడుతూ.. సరఫరాలో ఎలాంటి కొరత లేదని, ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. అధికారిక విధానాల ప్రకారం బుకింగ్ చేసుకున్న వారికే సిలిండర్లు అందజేస్తామని స్పష్టం చేశారు. పోలీసులు ఘటనపై కేసు నమోదు చేసి, గొడవకు కారణమైన వారిని గుర్తించే పనిలో ఉన్నారు. నగరంలో ఎల్‌పీజీ సరఫరా విషయంలో అపోహలు వ్యాపించకుండా ప్రజలు బాధ్యతగా వ్యవహరించాలని అధికారులు సూచిస్తున్నారు.

# ట్రెండింగ్‌గా మారిన “ఎనర్జీ లాక్ డౌన్”

మొదటి పేజీ తరువాయి

ఈ నేపథ్యంలో ప్రపంచ వ్యాప్తంగా ‘ఎనర్జీ లాక్‌డౌన్’ అనే పదం ఇప్పుడు నెట్టింట హాట్ టాపిక్‌గా మారింది.

ఎనర్జీ లాక్‌డౌన్ అంటే: ఆయా దేశాల్లోని ఇంధన వనరులైన పెట్రోల్, డీజిల్, గ్యాస్ విద్యుత్ కొరత ఏర్పడినప్పుడు, వాటి వినియోగాన్ని తగ్గించడానికి ప్రభుత్వం విధించే ఆంక్షలే ఎనర్జీ లాక్ డౌన్ . ఇందులో భాగంగానే వాహనాల వినియోగం తగ్గించడం, వర్క్ ఫ్రమ్ హోమ్ ప్రోత్సహించడంపై పరిమితులు వంటి చర్యలు తీసుకోవచ్చు. ప్రస్తుతం భారతదేశం తన చమురు అవసరాల కోసం 80 శాతానికి పైగా దిగుమతులపైనే ఆధారపడుతోంది. యుద్ధం కారణంగా సరఫరా తగ్గితే దేశీయంగా పెట్రోల్, డీజిల్ ధరలు పెరగడమే కాకుండా కొరత ఏర్పడే అవకాశం ఉంది.

దీనికి తోడు పార్లమెంట్‌లో ప్రధాని మోడీ చేసిన కొన్ని వ్యాఖ్యలను తప్పుగా అర్థం చేసుకున్న నెటిజన్లు, మళ్ళీ దేశంలో సాధారణ లాక్‌డౌన్ విధిస్తారేమోనని ‘ఇండియా లాక్‌డౌన్’ అనే ట్యాగ్‌ను ట్రెండ్ చేస్తున్నారు. అయితే, ప్రస్తుతం ప్రభుత్వం ఎనర్జీ ఆదా దిశగా సూచనలు చేస్తున్నప్పటికీ, అధికారికంగా ఎలాంటి లాక్‌డౌన్ ప్రకటించలేదు. ఇంధన ధరలు పెరిగితే రవాణా ఖర్చులు పెరిగి నిత్యావసరాల ధరలు కూడా పెరిగే అవకాశం ఉందని ఆర్థిక నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికే ప్రధాన నగరాల్లో ప్రజలు పానిక్ బయింగ్ చేస్తుండటంతో పెట్రోల్, డీజిల్ కొతర ఏర్పడుతుంది. ఎక్కడ చూసిన పెట్రోల్ బంకుల్లో నో స్టాక్ బోర్డులు దర్శనమిస్తున్నాయి. ఈ పరిణామాలు ఎనర్జీ లాక్ డౌన్ పై మరిన్ని ఉహాగానాలను పెంచుతున్నాయని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# ఇరాన్ దెబ్బ.. ఆర్మీ క్యాంపులు వదిలి హోటళ్లకు షిఫ్ట్ అయిన అమెరికా దళాలు

న్యూస్ డెస్క్, 26 మార్చి (క్రాంతి న్యూస్): గల్ఫ్ దేశాల్లోని అమెరికా సైనిక స్థావరాలపై ఇరాన్ తన అధునాతన క్షిపణులు, డ్రోన్లతో విరుచుకుపడుతున్న సంగతి తెలిసిందే. కాగా ఈ వార్ లో సైన్యం ప్రాణనష్టాన్ని నివారించడానికి అమెరికా దళాలు తమ బేస్‌లను ఖాళీ చేసి పౌర జనాభా ఉండే హోటళ్లకు తరలిపోతున్నాయని సమాచారం. ఈ మేరకు ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరఘ్చి చేసిన వ్యాఖ్యలు అంతర్జాతీయ స్థాయిలో సంచలనం సృష్టిస్తున్నాయి. సాధారణంగా సైనిక స్థావరాలు నిర్దేశిత లక్ష్యాలుగా ఉంటాయి కాబట్టి వాటిపై దాడులు చేయడం సులభం.

కానీ సైనికులు సామాన్య ప్రజలు నివసించే హోటళ్లలో బస చేయడం వల్ల దాడులను అడ్డుకోవచ్చని అమెరికా భావిస్తోందని ఇరాన్ ఆరోపిస్తోంది. అమెరికా తమ పౌరులను హ్యూమన్ షీల్డ్స్ గా వాడుకుంటోందని, ఇది యుద్ధ నియమాలకు విరుద్ధమని హెచ్చరించింది. ఒకవేళ అమెరికా సైనికులు హోటళ్లలో తలదాచుకున్నా, ఆ భవనాలను కూడా సైనిక లక్ష్యాలుగానే పరిగణిస్తామని ఇరాన్ స్పష్టం చేయడం పరిస్థితి తీవ్రతను తెలియజేస్తోంది. అంతేకాదు అమెరికా సైన్యం ఆచూకీ చెప్పాలంటూ ప్రజలకు విజ్ఞప్తి కూడా చేసింది.

మరోవైపు ఈ యుద్ధం వల్ల అమెరికా సైన్యానికి ఆర్థికంగా, వ్యూహాత్మకంగా భారీ దెబ్బ తగిలింది. ఫిబ్రవరిలో ప్రారంభమైన ‘ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ’ కారణంగా గల్ఫ్ ప్రాంతంలోని అమెరికా రక్షణ వ్యవస్థలు ఛిన్నాభిన్నమయ్యాయి. ముఖ్యంగా రాడార్ వ్యవస్థలు, శాటిలైట్ కమ్యూనికేషన్ టెర్మినల్స్, నిఘా పరికరాలు ఇరాన్ దాడుల్లో ధ్వంసం కావడంతో సుమారు 800 మిలియన్ డాలర్ల నష్టం వాటిల్లిందని అంచనా. ఈ నేపథ్యంలో సైనిక స్థావరాల్లో ఉండటం సురక్షితం కాదని భావించిన అమెరికా కమాండర్లు తమ దళాలను గ్రూపులుగా ఉంచేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది. సైనికులను చిన్న చిన్న బృందాలుగా విడగొట్టి వివిధ ప్రాంతాల్లోని హోటళ్లలో ఉంచడం ద్వారా పెద్ద ఎత్తున జరిగే క్షిపణి దాడుల నుండి వారిని రక్షించుకోవచ్చని అమెరికా భావిస్తున్నట్లు విశ్లేషకులు చెబుతున్నారు.

# ఆరోగ్యశ్రీలో విప్లవాత్మక మార్పులు 9.45 లక్షల మందికి ఉచిత వైద్యం

న్యూస్ డెస్క్, 26 మార్చి (క్రాంతి న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి ఇప్పటివరకు 9 లక్షల 45 వేల మందికి ఆరోగ్యశ్రీ ద్వారా ఉచిత వైద్య సేవలు అందించినట్లు ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ స్పష్టం చేశారు. గురువారం అసెంబ్లీలో క్వశ్చన్ అవర్ సందర్భంగా ఆరోగ్యశ్రీ బకాయిలు, సేవలపై సభ్యులు అడిగిన ప్రశ్నలకు ఆయన వివరణాత్మక సమాధానం ఇచ్చారు. గతంలో ఏడాదికి సగటున 2.5 లక్షల మందికి మాత్రమే సేవలు అందగా, ప్రస్తుతం ఆ సంఖ్య 4 లక్షలకు చేరిందని ఆయన పేర్కొన్నారు. తమ ప్రభుత్వం ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ఆస్పత్రులకు చెల్లింపులను భారీగా పెంచిందని, గత ప్రభుత్వ హయాంలో నెలకు సగటున రూ. 52 కోట్లు చెల్లిస్తే, ప్రస్తుతం నెలకు రూ. 89 కోట్లు రెగ్యులర్‌గా చెల్లిస్తున్నామని మంత్రి వెల్లడించారు.

గత ప్రభుత్వం నుంచి వచ్చిన రూ. 600 కోట్ల ఆరోగ్యశ్రీ బకాయిలు, రూ. 130 కోట్ల ఈహెచ్ఎస్ బకాయిలను కూడా క్రమంగా తగ్గిస్తూ వస్తున్నామని మంత్రి తెలిపారు. 2023 డిసెంబర్ 8 నుంచి ఇప్పటివరకు సుమారు రూ. 2400 కోట్లకు పైగా పేమెంట్స్ చేశామని, ప్రస్తుతం ప్రైవేట్ ఆస్పత్రులకు కేవలం రూ. 250 కోట్ల బకాయిలు మాత్రమే ఉన్నాయని వివరించారు. ప్రైవేట్ ఆస్పత్రులు ఆరోగ్యశ్రీ సేవలకు నిరాకరిస్తున్నాయన్న ప్రతిపక్షాల ఆరోపణలను ఆయన ఖండించారు. తాము అధికారంలోకి వచ్చే నాటికి 330గా ఉన్న నెట్‌వర్క్ ఆస్పత్రుల సంఖ్య ఇప్పుడు 537కు పెరగడమే తమ పనితీరుకు నిదర్శనమని మంత్రి పేర్కొన్నారు. ములుగు, నారాయణపేట వంటి మారుమూల జిల్లాల్లోనూ ప్రజలకు మెరుగైన వైద్యం అందేలా చర్యలు తీసుకున్నామని ఆయన స్పష్టం చేశారు.

## ఉగాదికి మర్యాద ఇవ్వలేదని ఏడేళ్ల బామ్మర్ది హత్య

న్యూస్ డెస్క్, 26 మార్చి (క్రాంతి న్యూస్): ఉగాది పండగకు వచ్చిన తనకు అత్తామామలు మర్యాద ఇవ్వలేదని ఏడేళ్ల బామ్మర్దిని హత్య చేశాడో బావ. ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపురం జిల్లా యాడికి మండలం కోనుప్పలపాడులో ఈ ఘటన తీవ్ర కలకలం రేపింది. బుధవారం పాఠశాల నుంచి వస్తుండగా బాలుడు వేమ్ చంద్రను అతడి బావ బోయ సర్వేశ్ మాయమాటలు చెప్పి బైక్ ఎక్కించుకుని తన వెంట తీసుకువెళ్లాడు. అనంతరం వేమ్ చంద్రను హత్య చేసి కుందనకొటకొండల్లో పడేశాడు. అయితే నిన్న స్కూల్ ముగిసినా తమ కుమారుడు ఇంటికి రాకపోవడంతో వేమ్ చంద్ర తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు స్కూల్ పరిసరప్రాంతంలోని సీసీ టీవీ ఫుటేజ్ ఆధారంగా బాలుడిని అతడి బావ బోయ సర్వేశ్ తీసుకువెళ్లి హత్య చేసినట్లు నిర్ధరించారు. అయితే తనకు మర్యాద ఇవ్వలేదని సర్వేశ్ ఈ దారుణానికి పాల్పడినట్లు పోలీసులు గుర్తించారు. ఉగాదికి తన భార్యతో కలిసి బోయ సర్వేశ్ అత్తారింటికి వచ్చాడు. అత్తారింట్లో తనకు గౌరవం ఇవ్వడం లేదని అత్త,మామలపై కక్ష పెంచుకున్న సర్వేశ్ తన బావమరిదిని హత్య చేశాడు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర విషాదం నింపింది.

# తెలంగాణ ప్రజాప్రతినిధుల క్రీడా పండుగ ఇక మైదానంలోకి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు

న్యూస్ డెస్క్, 26 మార్చి (క్రాంతి న్యూస్): తెలంగాణ రాష్ట్ర శాసనసభ, శాసనమండలి సభ్యుల కోసం ప్రత్యేక క్రీడా పోటీలు నిర్వహించనున్నారు. ఈ నెల 29, 30 తేదీల్లో హైదరాబాద్‌లోని గచ్చిబౌలి స్టేడియంలో ఈ పోటీలు జరగనున్నాయి. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను అధికారులు వేగవంతం చేశారు. గచ్చిబౌలి స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో రెండు రోజుల పాటు ఈ పోటీలు కొనసాగుతాయి. క్రికెట్, బ్యాడ్మింటన్, వాలీబాల్, టెన్నిస్ వంటి క్రీడలతో పాటు అథ్లెటిక్స్ విభాగంలోనూ పోటీలు ఉండనున్నాయి.

కాగా, నిరంతరం ప్రజా సమస్యలు, రాజకీయాలతో బిజీగా ఉండే ప్రజాప్రతినిధులకు మానసిక ఉల్లాసాన్ని అందించడంతో పాటు, వారిలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడం ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశం. ఉమ్మడి రాష్ట్రం నుంచి ఉన్న సంప్రదాయాన్ని కొనసాగిస్తూ.. ప్రస్తుత శాసనసభ స్పీకర్, మండలి చైర్మన్ పర్యవేక్షణలో ఈ పోటీలు జరగనున్నాయి. అధికార, ప్రతిపక్ష పార్టీలకు చెందిన ప్రజాప్రతినిధులందరూ ఈ క్రీడల్లో పాల్గొననున్నారు. క్రీడాకారులకు కావాల్సిన కిట్లు, ట్రాక్ సూట్లు, వైద్య సదుపాయాలను అధికారులు ఇప్పటికే సిద్ధం చేశారు.

# ‘వందేభారత్ ఎక్స్‌ప్రెస్’ ఆహారంలో పురుగులు.. ఐఆర్సీటీసీ కి రూ.10 లక్షల జరిమానా

న్యూస్ డెస్క్, 26 మార్చి (క్రాంతి న్యూస్): పాట్నా-టాటానగర్ వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌లో ప్రయాణికుడికి వడ్డించిన పెరుగు లో పురుగులు కనిపించడం సంచలనం సృష్టించింది. ఈ ఘటనపై తీవ్రంగా స్పందించిన రైల్వే మంత్రిత్వ శాఖ ఐఆర్సీటీసీ కి భారీ జరిమానా విధించింది. వివరాల్లోకి వెళితే.. మార్చి 15న పాట్నా నుంచి టాటానగర్ వెళ్తున్న వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌లో రితేష్ కుమార్ సింగ్ అనే ప్రయాణికుడికి పెరుగు వడ్డించారు. ఆ పెరుగులో పురుగులు పాకుతుండటాన్ని ఆయన గమనించి వీడియో తీశారు.

అయితే, ఆ వీడియోను బాధితుడు సోషల్ మీడియాలో పోస్ట్ చేయడంతో అది కాస్త వైరల్ అయ్యింది. రైల్వే అధికారులు వచ్చి తనిఖీ చేసినప్పుడు కూడా పురుగులు స్పష్టంగా కనిపించాయి. అక్కడి సిబ్బంది అవి పురుగులు కావని, కేసరి అని కవర్ చేసే ప్రయత్నం చేయడంపై నెటిజన్లు మరింత ఆగ్రహం వ్యక్తం చేశారు. సోషల్ మీడియాలో నిరసనలు వెల్లువెత్తడంతో రైల్వే శాఖ ఈ అంశాన్ని సీరియస్‌గా తీసుకుంది. ఐఆర్సీటీసీ కి రూ. 10 లక్షల జరిమానా విధించింది. అదేవిధంగా సదరు ఆహార సేవల విభాగం పై రూ.50 లక్షల జరిమానా విధిస్తూ, వారి కాంట్రాక్టును రద్దు చేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది.

# నేడు అన్ని రాష్ట్రాల సీఎంలతో ప్రధాని మోదీ కీలక భేటీ..పశ్చిమాసియా యుద్ధంపై సమీక్ష

మొదటి పేజీ తరువాయి

ఇది కూడా భారత్‌కు తీవ్ర ఆందోళన కలిగించే విషయం. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో శాంతి, చర్చల ప్రాధాన్యం ప్రపంచానికి తెలియజెప్పేలా ముక్తకంఠంతో మన స్వరం వినిపించడం అవసరం” అని అన్నారు.



యుద్ధం మొదలైనప్పటి నుంచి అనేక దేశాల నాయకులతో తాను మాట్లాడానని, నిరంతరం చర్చలు జరుపుతున్నామని ప్రధాని వివరించారు. పశ్చిమాసియా యుద్ధం ప్రభావం భారత్‌పై వీలైనంత తక్కువగా ఉండేలా నిరంతర ప్రయత్నాలు జరుగుతున్నాయని మోదీ తెలిపారు. అందుకు మన ఆర్థిక వ్యవస్థ పునాదులు పటిష్ఠంగా ఉండటమే కారణమని పేర్కొన్నారు.


మరోవైపు, యుద్ధ భూమిలో చిక్కుకున్న భారతీయులను సురక్షితంగా స్వదేశానికి తీసుకొచ్చే ప్రయత్నాలు కొనసాగిస్తున్న కేంద్రం.. ఇప్పటి వరకూ 4.25 లక్షల మంది భారత్‌కు తీసుకొచ్చింది. ఇరాన్ నుంచి 1000 మంది రాగా.. వీరిలో 700 మంది విద్యార్థులు ఉన్నారు.

# వామ్మో.. ఇంట్లో పాముల కలకలం.. ఒకే చోట 100కు పైగా!



న్యూస్ డెస్క్, 26 మార్చి (క్రాంతి న్యూస్): సూర్యాపేట పట్టణంలోని ఓ నివాస ప్రాంతంలో ఉన్న ఇంట్లో పాములు కనిపించడం కలకలం రేపింది. ఇంటి యజమానులు బాత్రూమ్ శుభ్రం చేస్తుండగా మొదట ఒక పాము కనిపించింది. వెంటనే అప్రమత్తమైన కుటుంబ సభ్యులు బయటకు పరుగులు తీశారు. ఈ సంఘటన జిల్లాలో కలకలం రేపుతోంది. వివరాల్లోకి వెళితే.. సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డు బీవీ కాలనీలో యాతకుల మధు ఇంట్లోని బాత్రూమ్‌లో ఒక్కసారిగా సుమారు 100కి పైగా పాము పిల్లలు బయటపడటంతో కుటుంబ సభ్యులు భయాందోళనకు గురయ్యారు. ఈ ఘటన గమనించిన ఇంటి యజమానులు వెంటనే స్థానికులను అప్రమత్తం చేసి, పాము పిల్లలను జాగ్రత్తగా తొలగించారు. ఒకేసారి ఇంత పెద్ద సంఖ్యలో పాము పిల్లలు కనిపించడం ఆ ప్రాంతంలో చర్చనీయాంశంగా మారింది. కాలనీ వాసుల వివరాల ప్రకారం.. ఇంటి చుట్టూ పక్కన ఉన్న ఖాళీ స్థలాల్లో ఇళ్ల నిర్మాణం జరగకపోవడం, అక్కడ చెత్త, పొదలు పెరగడం వల్లే పాములు పెరిగే పరిస్థితి ఏర్పడిందని ఆరోపిస్తున్నారు. ఈ ఖాళీ స్థలాలు పాములకు ఆశ్రయం కల్పిస్తున్నాయని వారు తెలిపారు. అందువల్ల, ఇటువంటి ఖాళీ స్థలాల యజమానులపై సంబంధిత అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని, ప్రాంతాన్ని శుభ్రంగా ఉంచేలా చర్యలు చేపట్టాలని కాలనీ వాసులు కోరుతున్నారు. ఇంటి చుట్టూ చెత్త, గడ్డి పెరగడం వల్ల పాములు వచ్చి ఉండవచ్చని అధికారులు తెలిపారు. వర్షాకాలంలో ఇలాంటి ఘటనలు ఎక్కువగా జరుగుతాయని స్థానికులు హెచ్చరించారు. స్థానికులు మాట్లాడుతూ.. ఇలాంటి ఘటన ఎప్పుడూ చూడలేదు అని చాలా భయంగా ఉంది అని స్థానికులు తెలిపారు. ఈ ఘటనతో ప్రాంతంలో కొంతసేపు ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ప్రస్తుతం పరిస్థితి అదుపులోకి వచ్చినప్పటికీ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.

# పీఆర్సీ గడువు మళ్లీ పొడిగింపు



న్యూస్ డెస్క్, 26 మార్చి (క్రాంతి న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగులకు మరోసారి నిరాశే మిగిలింది. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల వేతన సవరణ కమిషన్ గడువును ప్రభుత్వం పెంచింది. పీఆర్సీ గడువు సెప్టెంబర్ నెలాఖరు వరకు పొడిగించింది. ప్రస్తుత పీఆర్సీ కమిటీ గడువు 31 మార్చి తో ముగియనుంది. ఈ నేపథ్యంలో మరో ఆరు నెలల పాటు కమిటీ గడువును పొడిగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. కాగా, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు కొత్త పీఆర్సీ కోసం చాలా కాలంగా ఎదురు చూస్తున్నారు. కానీ కొత్త పీఆర్సీ నివేదిక ఇంకా ప్రభుత్వానికి చేరలేదు. ఈ తరుణంలో కొత్త పీఆర్సీ కోసం ఉద్యోగ సంఘాల నేతలు ప్రభుత్వానికి పలుమార్లు వినతిపత్రాలు సమర్పించారు.

# టిప్పర్‌ను ఢీకొన్న ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు మంటల్లో 10 మంది సజీవదహనం!

న్యూస్ డెస్క్, 26 మార్చి (క్రాంతి న్యూస్): ఆంధ్రప్రదేశ్‌లోని మార్కాపురం జిల్లాలో గురువారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో 10 మంది ప్రయాణికులు సజీవదహనమయ్యారు. వివరాల్లోకి వెళితే.. రాయవరం సమీపంలోని క్వారీల వద్ద హరికృష్ణ ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు, టిప్పర్ ఎదురెదురుగా ఢీకొనడంతో భారీ ప్రమాదం సంభవించింది. ఈ క్రమంలో రెండు వాహనాల్లోనూ ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో, బస్సులో ప్రయాణిస్తున్న 10 మంది ప్రయాణికులు బయటకు రాలేక సజీవదహనమయ్యారు.

క్షణాల్లోనే అంటుకున్న మంటలు

ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం.. హైదరాబాద్ నుంచి ప్రకాశం జిల్లా పామూరు వైపు వెళ్తున్న హరికృష్ణ ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు, రాయవరం క్వారీల వద్ద వేగంగా వస్తున్న టిప్పర్‌ను బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో టిప్పర్ డీజిల్ ట్యాంక్ పగిలిపోవడంతో క్షణాల్లోనే మంటలు రెండు వాహనాలకు వ్యాపించాయి. మంటల తీవ్రత ఎక్కువగా ఉండటంతో, ప్రయాణికులు తమ సీట్ల నుండి లేచి బయటకు వచ్చే లోపే బస్సు పూర్తిగా అగ్నికి ఆహుతైపోయింది. ప్రమాద సమయంలో బస్సులో సుమారు 40 మంది ప్రయాణికులు ఉన్నట్లు సమాచారం. గాఢ నిద్రలో ఉన్న ప్రయాణికులు ఒక్కసారిగా జరిగిన ఈ ప్రమాదంతో ఉలిక్కిపడ్డారు. కొందరు కిటికీలు పగులగొట్టుకుని ప్రాణాలతో బయటపడగా, లోపల చిక్కుకుపోయిన 10 మంది అక్కడికక్కడే మరణించారు. తీవ్రంగా గాయపడిన 12 మందిలో మరికొందరి పరిస్థితి విషమంగా ఉందని, మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉందని అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

పోలీసుల సహాయక చర్యలు..

సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం సమీపంలోని మార్కాపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతదేహాలు పూర్తిగా గుర్తుపట్టలేనంతగా కాలిపోవడంతో వారిని గుర్తించడం పోలీసులకు సవాలుగా మారింది.

ప్రమాద వివరాలు తెలుసుకున్న ప్రభుత్వం దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. బాధిత కుటుంబాలకు రూ. 5 లక్షల ఎక్స్ గ్రేషియా ప్రకటించింది. అటు కేంద్రప్రభుత్వం సైతం బాధిత కుటుంబాలకు రూ. 2 లక్షల పరిహారం ప్రకటించింది.

# దండకారణ్యంలో మిగిలింది మూడు దళాలే..! తెలంగాణ వాసి ‘రూపి’ దళంపైనే అందరి దృష్టి

మొదటి పేజీ తరువాయి

మరోవైపు దేవ్‌జీ, మల్లా రాజిరెడ్డి వంటి అగ్రనేతలు ఇప్పటికే తెలంగాణలో లొంగిపోవడం, అలాగే లొంగిపోనీ పక్షంలో భారీ కూంబింగ్ కార్యకలాపాలు చేపట్టి అంతమొందిస్తామని కేంద్ర హోం మంత్రి అమిత్ షా హెచ్చరించడం కూడా వీరి లొంగుబాటుకు దోహదపడుతుందని భావిస్తున్నారు.

రూపిది తెలంగాణే..

రూపి అలియాస్ రంగబోయిన భాగ్య స్వస్థలం తెలంగాణలోని సిద్ధిపేట జిల్లా మిరుదొడ్డి మండలం ధర్మారం గ్రామం. సుమారు 46 ఏళ్ల వయసున్న ఆమె 2004లో మావోయిస్టు పార్టీలో చేరి, మొదట ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో, ఆ తర్వాత అబూజ్‌మడ్‌లో పనిచేశారు. ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో జరిగిన భారీ లొంగుబాట్ల సందర్భంగా.. తెలంగాణలో ఇంకా మిగిలి ఉన్న మావోయిస్టుల జాబితాను రాష్ట్ర డీజీపీ విడుదల చేయగా.. అందులో రూపి పేరు ఉండటం గమనార్హం.

## బీజేపీ, ఈసీ కలిసి ఓటు హక్కును లాగేసుకుంటున్నాయి

న్యూస్ డెస్క్, 26 మార్చి (క్రాంతి న్యూస్): అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో పశ్చిమబెంగాల్‌లో పార్టీల మధ్య విమర్శలు ఊపందుకున్నాయి. బెంగాల్ సీఎం ముఖ్యమంత్రి మమతా బెనర్జీ బీజేపీపై తీవ్రస్థాయిలో విరుచుకుపడుతున్నారు. ప్రజాస్వామ్యాన్ని బలహీనపరిచేందుకు బీజేపీ, కేంద్రం, ఎన్నికల సంఘం రాజ్యాంగ సంస్థలను దుర్వినియోగం చేస్తున్నాయని మమతా బెనర్జీ ఆరోపించారు. మైనగురిలో బుధవారం జరిగిన ఓ ఎన్నికల ర్యాలీలో ప్రసంగిస్తూ.. బీజేపీ నేతృత్వంలోని కేంద్రం, ఎన్నికల సంఘం ‘ప్రజల ఓటు హక్కును లాక్కుంటున్నాయ’ని ఆరోపించారు. నేడు ఓటుహక్కును లాక్కున్న వారు రేపు ఎన్నార్సీని తెచ్చి, పౌరసత్వాన్ని కూడా లాక్కుంటారని ఆరోపించారు. సర్ పేరుతో కొన్ని వర్గాలను ఎన్నికల ప్రక్రియల నుంచి తొలగిస్తున్నారు. రాజబన్షీలతో పాటు మహిళల ఓటర్ల పేర్లను కూడా తీసేశారు. సర్ కారణంగా సంభవించే మరణాలకు ఎవరు బాధ్యత వహిస్తారని ప్రశ్నించారు. అధికారంలో ఉన్న టీఎంసీకి అధికారాలు లేకుండా చేస్తున్నారని, తనకు అతిపెద్ద బలం రాష్ట్ర ప్రజలేనని చెప్పారు. తన వద్ద నుంచి అన్నీ లాగేసుకున్నారు. ఇప్పుడు నా చేతుల్లో ఉన్నది కేవలం ప్రజలేనని పేర్కొన్నారు.

# పీఎన్‌జీకి మారకపోతే ఎల్‌పీజీ సరఫరా బంద్: ప్రభుత్వ ఉత్తర్వులు

మొదటి పేజీ తరువాయి

3 నెలల్లోగా పీఎన్‌జీకి మారాలని సూచించింది.



పశ్చిమాసియా ఉద్రిక్తతల కారణంగా ఎల్‌పీజీ కొరతను అధిగమించేందుకు ప్రభుత్వం ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. పీఎన్‌జీ మారడం ద్వారా సిలిండర్ల రీఫిల్ బుకింగ్ పని తప్పుతుంది, 24 గంటల పాటు గ్యాస్ సరఫరా ఉంటుంది. సాంకేతిక కారణాలతో ఇంటికి చేరే పైప్డ్ గ్యాస్ రాని పక్షంలోనే ఎల్‌పీజీ సరఫరా చేయనున్నారు. దీనికోసం పీఎన్‌జీ గ్యాస్ కంపెనీ నుంచి ఎన్‌ఓసీ తీసుకోవాలని తెలిపింది. ఇక, పైప్డ్ గ్యాస్‌లైన్ విషయంలో నిర్ణీత గడువులోపు అధికారులు అనుమతులు ఇవ్వాలని, ఎక్కువ ఫీజు కూడా వసూలు చేయొద్దని పేర్కొంది.

6 కోట్ల బ్యారెళ్ల రష్యా చమురు

మరోవైపు, పశ్చిమాసియా యుద్ధ ప్రభావం వల్ల దేశీయంగా ఇంధన సరఫరాకు ఆటంకం లేకుండా ఉండేందుకు భారత్ ప్రయత్నాలను కొనసాగిస్తూనే ఉంది. ఈ క్రమంలోనే తాజాగా రష్యా నుంచి 6 కోట్ల బ్యారెళ్ల చమురును మన రిఫైనరీలు కొనుగోలు చేశాయని సమాచారం. ఈ చమురు ఏప్రిల్ నెలలో డెలివరీ కానుంది. ఈ మేరకు బ్లూమ్‌బర్గ్ కథనం పేర్కొంది. అయితే, మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతలు కొనసాగుతున్న కారణంగా బ్రెంట్ క్రూడ్ కోసం మన చమురు శుద్ధి సంస్థలు బ్యారెల్‌కు అదనంగా 5-15 డాలర్ల వరకు చెల్లించినట్టు తెలుస్తోంది.

## భారత జీడీపీ అంచనాలను పెంచిన ఎస్అండ్‌పీ

న్యూస్ డెస్క్, 26 మార్చి (క్రాంతి న్యూస్): ఈ ఏడాది ఏప్రిల్ నుంచి మొదలయ్యే 2026-27 ఆర్థిక సంవత్సరానికి భారత జీడీపీ వృద్ధి అంచనాను ఎస్అండ్‌పీ గ్లోబల్ రేటింగ్స్ పెంచింది. ప్రైవేట్ వినియోగం, పెట్టుబడులు, ఎగుమతుల మద్దతుతో వృద్ధి 7.1 శాతానికి పెరుగుతుందని బుధవారం ప్రకటనలో తెలిపింది. అయితే, మధ్యప్రాచ్యంలోని సంఘర్షణ కారణంగా పెరిగే ఇంధన ధరలు ఆర్థిక పరిస్థితిపై ఒత్తిడి పెంచవచ్చని ఎస్అండ్‌పీ గ్లోబల్ తన నివేదికలో తెలిపింది. భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, నిరంతరం వాణిజ్య సంబంధిత అనిశ్చితుల వల్ల కలిగే నష్టాలు, వస్తువుల ధరల పెరుగుదల, వాణిజ్య, పెట్టుబడుల్లో హెచ్చుతగ్గులు భారత్‌ను ప్రభావితం చేయవచ్చని అభిప్రాయపడింది. కానీ, ప్రైవేట్ వినియోగం, ప్రైవేటు పెట్టుబడుల పునరుద్ధరణ, పటిష్టమైన ఎగుమతులను దృష్టిలో ఉంచుకుని ప్రస్తుత 2025-26 ఆర్థిక సంవత్సరంలో వృద్ధి 40 బేసిస్ పాయింట్లు పెంచి 7.6 శాతానికి, వచ్చే ఆర్థిక సంవత్సరానికి 20 బేసిస్ పాయింట్లు పెంచి 7.1 శాతానికి సవరించామని నివేదిక వెల్లడించింది.

## పాలడుగు శ్రీ సీతా రామచంద్ర స్వామి దేవస్థాన నూతన కమిటీ ఎన్నిక



మోత్కూర్, 26 మార్చి (క్రాంతి న్యూస్): మండలంలోని పాలడుగు గ్రామంలో శ్రీ సీతా రామచంద్ర స్వామి వారి దేవస్థాన నూతన కమిటీని గురువారం గ్రామస్తుల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.దేవస్థాన కమిటీ నూతన అధ్యక్షులుగా పులగం వెంకట్ రెడ్డి ఎన్నికయ్యారు. గౌరవ అధ్యక్షులుగా అంతటి భగవంతు ఉపాధ్యక్షులు కొసన ఉప్పలయ్య, కొంపల్లి అంజయ్య.కార్యదర్శి శివరాత్రి కృష్ణయ్య సహాయ కార్యదర్శులు ముక్కముల రవి, బరిగెల రాజుప్రచార కార్యదర్శులు ఆళ్ల సోమప్ప, ముక్కెర్ల మహేష్ కోశాధికారి ఎడ్ల భగవంత్ మరియు సలహాదారులు కూడా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు వెంకట్ రెడ్డి మాట్లాడుతూ..స్వామి వారి ఆలయ అభివృద్ధికి, భక్తుల సౌకర్యార్థం కమిటీ సభ్యులందరి సహకారంతో శక్తివంచన లేకుండా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అంతటి భగవంతు, ఉప సర్పంచ్ దడిపెల్లి సైదులు, మాజీ ఎంపీటీసీ అంతటి నర్సయ్య, మాజీ సర్పంచ్ మద్రిపెల్లి యాదయ్య. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


## జిల్లా ప్రజలకు శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపిన కంచర్ల రామకృష్ణారెడ్డి



మోత్కూర్, 26 మార్చి (క్రాంతి న్యూస్): యాదాద్రి భువనగిరి జిల్లా ప్రజలకు, పార్టీ శ్రేణులకు మరియు అభిమానులకు బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, ఆయిల్‌ఫెడ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ కంచర్ల రామకృష్ణారెడ్డి శ్రీరామనవమి పండుగ సందర్భంగా ఘనంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన ఒక పత్రిక విలేకరులతో మాట్లాడుతూ, లోక కల్యాణం కోసం అవతరించిన ఆదర్శ మూర్తి, మర్యాద పురుషోత్తముడైన శ్రీరామచంద్రుని ఆశీస్సులు జిల్లాలోని ప్రతి కుటుంబంపై ఉండాలని ఆకాంక్షించారు. దుష్ట శిక్షణ, శిష్ట రక్షణ కోసం అవతరించిన ఆ రామయ్య మార్గం నేటి సమాజానికి ఎంతో స్ఫూర్తిదాయకమని ఆయన పేర్కొన్నారు. చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా జరుపుకునే ఈ పండుగను జిల్లా ప్రజలు, పార్టీ కార్యకర్తలు భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాల మధ్య, సోదరభావంతో జరుపుకోవాలని కోరారు.

## నర్సంపేట ఏసిపి విచారణ తీరుపై మానవ హక్కుల కమిషన్ కి ఫిర్యాదు

### ముదిరాజ్ సంఘం జిల్లా యూత్ అధ్యక్షులు కాటా కుమారస్వామి




నర్సంపేట, 26 మార్చి (క్రాంతి న్యూస్): చెన్నారావుపేట పోలీస్ స్టేషన్లో బుధవారం సాయంత్రం 5 గంటలకు దొంతరబోయిన కొమ్మాలు,రాజేందర్ వారీ పిటిషన్ ఇప్పటివరకు విచారణ చేయకపోగా నమోదు చేయకపోవడం అట్రాసిటీ కేసులో పూర్తి బాధ్యత ఏసిపి వారి ఆధ్వర్యంలో పూర్తి న్యాయ విచారణ సాక్షులతో వాస్తవాల ప్రకారం దెబ్బలు పడ్డ ఇద్దరికీ అదే అట్రాసిటీ కేసు గొడవలో ఉన్న వారికి అదే కేసు ఎసిపి సాక్షులను మరియు తన ఇష్ట పూర్వకంగా ఎఫ్ఐఆర్ సంఘటన స్థలాన్ని కాకుండా ఫోటోలు వీడియోలు తీసి క్లోజ్ చేసే క్రమంలో జల్లి ప్రజలు ప్రశ్నించగా ప్రశ్నించిన వారిపై కేసులు పెడతానని బెదిరించి ఆ విషయాన్ని పోలీస్ స్టేషన్ ముందు ధర్నా చేయగా ధర్నా చేసినప్పటికీ ఎలాంటి స్పందన లేదు. కోర్టులో కేసు వేసుకుంటావా వేసుకో,మానవ హక్కుల బంధం కలిగే విధంగా మాట్లాడి తనపై మానవ హక్కుల సంఘం తెలంగాణ రాష్ట్రం కంప్లీట్ ద్వారా పూర్తి న్యాయ విచారణ చేయమని ప్రార్థనతో మనవి చేయడం జరిగింది.అదేవిధంగా నిన్న అధికార విధుల ఆటంకం కేసు మరియు పోలీస్ ఎస్కార్ట్ మరియు పోలీసులపై దాడి అని ఐదు కేసులు పెట్టారు అందులో ఏ వన్ వ్యక్తి జక్కా అశోక్ యాదవ్ పిఎస్ పరిధిలో సీసీ ఫుటేజ్ లో లేనట్లయితే ఆ ధర్నాలో లేకుంటే మీరు ఏదైతే ప్రభుత్వ అధికార దుర్వినియోగంతో అధికారుల అండదండలతో కేసులు తప్పుడు కేసులు బనాయించారు. మేము హైకోర్టులో క్వాస్ పిటిషన్ లో పిఎస్ లో వీడియోలో ఆధారంగా మీడియా ఆధారంగా ప్రింటింగ్ ఎలక్ట్రానిక్ మీడియా ఆధారంగా అందులో గనుక లేనట్లయితే కేసు నిలబడక పోతే దానికి సరైన మూల్యం చెల్లించుకోవాలి. రాజకీయ అండదండలు హైకోర్టు దాక రాకపోవచ్చు ఒక వ్యక్తి పై దాడి మాత్రం చేసుకుంటే రాజకీయ జోక్యం ఉండొచ్చు కానీ రాజకీయానికి పోలీస్ శాఖ తప్పుదారిలో నడుస్తే రాజ్యాంగం ఆర్టికల్ 14 ప్రకారం ప్రశ్నించే తత్వం ప్రభుత్వాధికారినీ సాంఘిక చర్యలకు జిపి లొకేషన్ ఫోటోలతో సహా లైవ్ లొకేషన్ తో సహా పూర్తి వీడియోలు తీయడం జరిగింది. ఇలా తప్పుడు కేసులు తప్పుడు ఆరోపణలు చేస్తారని ముందే గ్రహించడం జరిగింది.

## మతం మార్చుకుని ఎస్సీ హక్కులు పొందడం రాజ్యాంగ విరుద్ధం: విశ్వహిందూ పరిషత్

నవాబు పెట్, 26 మార్చి (క్రాంతి న్యూస్): మతం మార్చుకుని కూడా ఎస్సీ రిజర్వేషన్ ప్రయోజనాలు పొందడం రాజ్యాంగానికి విరుద్ధమని విశ్వహిందూ పరిషత్ నేత గూడ రమేష్ పేర్కొన్నారు. క్రైస్తవ జీవన విధానం అనుసరిస్తూ ఎస్సీ సర్టిఫికెట్లు పొందడం సామాజిక మోసం అని ఆయన అన్నారు. హిందూ సమాజంలో శతాబ్దాలుగా వివక్ష, అస్పృశ్యత ఎదుర్కొన్న వర్గాలకు రక్షణగా రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్లను, మతం మారిన తరువాత కూడా వినియోగించడం న్యాయబద్ధం కాదని స్పష్టం చేశారు. ఒకవైపు క్రైస్తవ మతాన్ని స్వీకరించి, మరోవైపు ఎస్సీ హక్కులను పొందడం ద్వంద్వ వైఖరి అని విమర్శించారు. ఇటీవల సుప్రీంకోర్టు తీర్పు ఈ అంశంపై స్పష్టమైన మార్గదర్శకత్వం ఇచ్చిందని, తప్పుడు కుల ధృవపత్రాలతో ప్రయోజనాలు పొందుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించిందని తెలిపారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వాలు, జిల్లా కలెక్టర్లు, రెవెన్యూ, విజిలెన్స్, పోలీస్ శాఖలు కలిసి ప్రత్యేక దర్యాప్తు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. తప్పుడు సర్టిఫికెట్లు, మోసం, ఫోర్జరీ వంటి కేసుల కింద చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వ ఉద్యోగాలు, విద్యా ప్రవేశాలు, ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు, సంక్షేమ పథకాలు, రాజకీయ రిజర్వేషన్లలో అనర్హులు ప్రయోజనాలు పొందితే వాటిని రద్దు చేయాలని అన్నారు. దేశవ్యాప్తంగా ఎస్సీ రిజర్వేషన్లపై సమగ్ర ఆడిట్ నిర్వహించి, తప్పుడు ధృవపత్రాలను రద్దు చేసి, నిజమైన అర్హులకు న్యాయం చేయాలని విశ్వహిందూ పరిషత్ తరపున కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను గూడ రమేష్ కోరారు.

## వెన్నెలగడ్డ కరెంటు ఆఫీస్ దగ్గర జరిగిన కరెంటోళ సమ్మె



కుత్బుల్లాపూర్, 26 మార్చి (క్రాంతి న్యూస్): వెన్నెలగడ్డ, కరెంట్ ఆఫీస్ లో తెలంగాణ విద్యుత్ ఆర్టిసన్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి కరెంట్ ఆఫీస్ లో జరుగుతున్న సమ్మె లో భాగంగా కార్మికులు అందరు సమ్మె నిర్వహించడం జరిగింది. ఈ సమ్మె లో వారి ప్రధాన సమస్యలు అని పరిష్కారం చెప్పటాలి అని వారు ప్రభుత్వంను కోరారు గడిచిన రెండు సంవత్సరాలుగా వారి గోడును ఎవరు పాటించుకోవట్లేదు ఇప్పటికైనా వారితో చర్చలు జరిపి వారి ప్రధాన డిమాండ్స్ ను అమోదించాలి అని కరెంట్ కార్మికులు కోరుతున్నారు.విద్య ఆహారతల ఆధారంగా ఆర్టిసన్ ఉద్యోగుల కన్వెరషన్ చేయాలి అని వివరించారు. ఈ కార్యక్రమం లో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని కరెంట్ కార్మికులు అందరు మహిళా కార్మికులు కూడా పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తే అక్రమ అరెస్టులా ప్రభుత్వమే

### ధర్నాలకు పరిమిషన్ ఇచ్చి అర్ధరాత్రి నాయకుల అక్రమ అరెస్టులు



కుత్బుల్లాపూర్, 26 మార్చి (క్రాంతి న్యూస్): సిపిఎం జిల్లా నాయకులు ఐలాపురం రాజశేఖర్, కీలుకాని లక్ష్మణ్, అర్ధరాత్రి జీడిమెట్ల పోలీసుల అక్రమ అరెస్టులను ఖండించండిపసుల అంజయ్య. రెండు పడకగదుల కాలనీల వాణిజ్య సముదాయాలను వేలం ద్వారా విక్రయాల్ని ఆపాలని కోరుతూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో జరగబోయే ఇందిరాపార్క్ దగ్గర ధర్నా కార్యక్రమానికి ప్రభుత్వం అనుమతి మంజూరు చేసినట్టే చేసి అర్ధరాత్రి నాయకుల్ని అరెస్టు చేయడం అప్రజాస్వామ్యమని అన్నారు రెండు పడక గదుల కాలనీవాసుల సమస్య ల పరిష్కారం కోసం గత పది రోజుల నుండి సిపిఎం పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వివిధ రూపాల్లో కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందని అయినా ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన రానిపక్షంలో చలో ఇందిరాపార్క్ ధర్నాకు పిలుపునివ్వడం జరిగిందని అన్నారు ప్రజా సమస్యల పరిష్కారం విషయంలో ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తే రానున్న కాలంలో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని అన్నారు ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు

## నేడు అమ్మాపురంలో శ్రీరామనవమి వేడుకలు

### ఆలయ అర్చకులు అళాహరి శేషాచార్యులు



తొర్రూరు, 26 మార్చి (క్రాంతి న్యూస్): అమ్మాపురం గ్రామంలో ప్రసిద్ధిగాంచిన శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో శుక్రవారం శ్రీరామనవమి వేడుకలు అంగరంగ వైభవంగా జరగనున్నాయని, దీనికి సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ అర్చకులు అళాహరి శేషాచార్యులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఉదయం 11:00 గంటలకు ఎదుర్కోళ్ళు, 11:30 నిమిషాలకు శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణోత్సవం, 29న సాయంత్రం 4:00 గంటలకు పారువేట (బండ్లు తిరుగుట), 30న సాయంత్రం 4:00 గంటలకు కొత్తగూడెం ద్వారా ఖానాపురంలో పారువేట (బండ్లు తిరుగుట), 31న ఉదయం 9:00 గంటలకు జీకే తండాలో పారువేట (బండ్లు తిరుగుట) కార్యక్రమాలు జరుగుతాయని అన్నారు. ప్రతి సంవత్సరం శ్రీరామనవమి పండుగ జరుపుకోవడం ఆనావయితీగా వస్తుందని, ఈ వేడుకలకు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకొని తమ మొక్కులు చెల్లించుకుంటారని పేర్కొన్నారు. అదేవిధంగా అమ్మాపురం అయ్యప్ప భక్తమండలి కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు గొప్ప వరం బి కే ఆర్



కుత్బుల్లాపూర్, 26 మార్చి (క్రాంతి న్యూస్): పోచంపల్లి కొల్తూరి ఐలమ్మ గండి మైసమ్మ 60 గజాలు ఇందిరమ్మ కాలనీ సాజిదా బేగం ,అశోక్ యాదవ్ ,296 ఎస్ దీప గాగిల్లాపూర్ పరిధికి చెందిన వారు అనారోగ్యంతో నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న వీరు కాంగ్రెస్ పార్టీ నాయకులు బి ఆర్ కె ఫౌండేషన్ అధ్యక్షులు బొంగునూరి కిషోర్ రెడ్డి,ని సంప్రదించారు వెంటనే స్పందించిన కిషోర్ రెడ్డి సీఎం సహాయనిధి ( సీఎంఆర్ఎఫ్ ) ద్వారా 60.000 వేల రూపాయిల చెక్కులు ఆర్థిక సాయం మంజూరు చేయించారు ఈ మంజూరు పత్రాలను 294 కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బాధితులకు అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం సహాయనిధి పేదలకు గొప్ప వరమని ఎల్లప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండి ఎలాంటి సమస్య అయినా తన దృష్టికి వస్తే ప్రజలకు అందుబాటులో ఉండి సమస్య పరిష్కారమయ్యే వరకు కృషి చేస్తానని తెలియజేశారు ఈ కార్యక్రమంలో 294 డివిజన్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎ ఆర్ సాదు యాదవ్, నాచారం కృష్ణ, మహేష్ ముదిరాజ్, నవీన్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు

## కదిలిన కల్తీ అల్లం పేస్టు డొంక..!




వికారాబాద్/తాండూరు, 26 మార్చి (క్రాంతి న్యూస్): కల్తీ అల్లం పేస్టు విక్రయాల గుట్టును పోలీసులు రట్టు చేశారు. 40కేజీల కల్తీ అల్లం పట్టుకుంటే విచారణలో 600కేజీలను స్వాదీనం చేసుకున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలను గురువారం జిల్లా ఎస్పీ స్నేహా మెహ్రా ఓ ప్రకటనలో వెల్లడించారు. తాండూరు పట్టణం పాత కూరగాయల మార్కెట్‌లో రేపాల శ్రీధర్ అనే వ్యాపారి కల్తీ అల్లం విక్రయాలు చేపడుతున్నట్లు సమాచారం అందింది. జిల్లా ఎస్పీ స్నేహా మెహ్రా ఆదేశాల మేరకు జిల్లా టాస్క్ ఫోర్స్ ఇంచార్జ్ ఇనుస్పెక్టర్ అన్వర్ పాష బృందం దాడులు నిర్వహించారు. వ్యాపారి నుంచి 40 కేజీల కల్తీ అల్లం స్వాదీనం చేసుకున్నారు. ఎక్కడి నుంచి తీసుకవస్తున్నారని విచారించగా కర్ణాటకలోని బీదర్ జిల్లాకు చెందిన యర్రమల్లి గిరిధర్ అనే వ్యక్తి తయారు చేసి సరఫరా చేస్తున్నట్లు తెలిసింది. వెంటనే బీదర్‌లోని అతని హోల్‌సేల్ షాపుపై దాడి చేసి, అక్కడ నిల్వ ఉంచిన మరో 560 కేజీల కల్తీ అల్లం వెల్లుల్లి పేస్ట్‌ను సీజ్ చేశారు. వారితో పాటు కల్తీ అల్లం రవాణాకు ఉపయోగించిన వాహనాన్ని(కేఏ 39 9028) కూడా సీజ్ చేశారు. ఈ మేరకు నిందితులు యర్రమల్లి గిరిధర్ (తయారీదారు, బీదర్), రేపాల శ్రీధర్ (విక్రేత, తాండూరు)లపై కేసు నమోదు చేసినట్లు ఎస్పీ స్నేహా మెహ్రా తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యంతో ఆడుకుంటూ, లాభార్జనే ధ్యేయంగా కల్తీ పదార్థాలను విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రజలు ఆహార పదార్థాల కొనుగోలు విషయంలో జాగ్రత్తగా ఉండాలని, ఎక్కడైనా కల్తీ జరుగుతున్నట్లు తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.

క్రాంతి
ఆంధ్రప్రదేశ్
epaper.krtvnews.com



## మార్కాపురం బస్ దుర్ఘటనలో కొడుకును కాపాడి తల్లి సజీవదహనం



ఏపీ న్యూస్, 26 మార్చి (క్రాంతి న్యూస్): సృష్టిలో తియ్యనిది అమ్మప్రేమ. నవమోసాలు మోసి బిడ్డలను కని ప్రపంచానికి పరిచయం చేసిన అమ్మ తన బిడ్డ ప్రాణాల కోసం తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా మంటల్లో ఆహుతైన విషాద ఘటన మార్కాపురం బస్సు ప్రమాదంలో చోటు చేసుకుంది.

బుధవారం తెల్లవారుజామున ఆంధ్రప్రదేశ్‌లోని మార్కాపురం జిల్లా రాయవరం సమీపంలో ప్రైవేట్ ట్రావెల్ బస్ లారీని ఢీకొని మంటలు చేలరేగి 14 మంది సజీవదహనమయ్యారు. ఈ ఘటన సమయంలో బస్సులోనే ప్రయాణిస్తున్న కనిగిరి మండలం మందాడి వారిపల్లికి చెందిన ఉప్పు రమాదేవి(45), ఆమె కుమారుడు కొడుకు మనోహర్ కూడా ఉన్నారు.

ప్రమాదానికి గురైన బస్సులో మంటలను గమనించిన తల్లి కొడుకును బయటికి తోసేసింది. అదే సమయంలో మంటలు ఎక్కువ కావడంతో రమాదేవి బస్సు మంటల్లో చిక్కుకుని సజీవదహనమైంది. కళ్లెదుటే తల్లి మరణించడంతో


## రూ.217 కోట్ల జీఎస్టీ స్కాం బట్ట బయలు..
### తెలుగు రాష్ట్రాలలో 72 షెల్ కంపెనీలు గుర్తింపు..!




ఏపీ న్యూస్, 26 మార్చి (క్రాంతి న్యూస్): : రెండు తెలుగు రాష్ట్రాలలో జరుగుతున్న జీఎస్టీ మోసాన్ని డైరెక్టరేట్ జనరల్ అఫ్ జీఎస్టీ ఇంటలిజెన్స్ అధికారులు వెలుగులోకి తీసుకువచ్చారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో విస్తరించిన ఈ సిండికేట్ ద్వారా సుమారు రూ. 217 కోట్ల ఫేక్ ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ దోపిడీ జరిగినట్లు నిర్ధారణ అయింది. అధికారులు నిర్వహించిన దర్యాప్తులో మొత్తం 72 నకిలీ (షెల్) కంపెనీలు గుర్తించారు. ఇవి కేవలం కాగితాల మీద మాత్రమే ఉండి, ఎలాంటి వ్యాపార కార్యకలాపాలు లేకుండా తప్పుడు ఇన్వాయిస్ లను సృష్టించి భారీగా ఐటీసీ క్లెయిమ్ చేస్తున్నట్లు బయటపడింది.

ఈ కుంభకోణంలో నిందితులు చాకచక్యంగా వ్యవహరించారు. అమాయకుల ఆధార్, పాన్ కార్డులతో నకిలీ జీఎస్టీ రిజిస్ట్రేషన్లు చేశారు. ఇంకా ఖాళీ షాపులను అద్దెకు తీసుకుని తాత్కాలిక కార్యాలయాలుగా చూపించారు. దీనితో డిజిటల్ లాగిన్ ల ద్వారా ఇన్వాయిస్ లు జారీ చేశారు. ఈ పద్ధతి ద్వారా దాదాపు రూ. 1,472 కోట్ల విలువైన నకిలీ ఇన్వాయిస్‌లు సృష్టించి, అందులో రూ. 217 కోట్ల మేర ప్రభుత్వానికి నష్టం కలిగించినట్లు అధికారులు వెల్లడించారు. ఈ స్కామ్‌కు ప్రధాన సూత్రధారి ధంట్ల ఆదిరెడ్డి (అలియాస్ అంజి రెడ్డి) పరారీలో ఉన్నాడు. కాగా రామావత్ నాగరాజు నాయక్, సిద్దిగోని ప్రభాకర్ అనే ఇద్దరు కీలక నిందితులను అరెస్ట్ చేశారు అధికారులు.

## అమరావతి రాజధానిగా చట్టబద్ధత కోసమే ప్రత్యేక సమావేశాలు.. స్పీకర్ కీలక వ్యాఖ్యలు..



ఏపీ న్యూస్, 26 మార్చి (క్రాంతి న్యూస్): ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పించే దిశగా అడుగులు వేస్తోంది రాష్ట్ర ప్రభుత్వం.. కేబినెట్ సమావేశంలో దీనిపై చర్చించి ప్రత్యేక తీర్మానం చేయనుండగా.. ఆ తర్వాత అసెంబ్లీ ప్రత్యేకంగా సమావేశం కానుంది.. దీనిపై స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ.. అమరావతి రాజధానిగా చట్టబద్ధత కోసమే ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలు అన్నారు.. ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతికి పూర్తిస్థాయి చట్టబద్ధత కల్పించే దిశగా కీలక అడుగు పడిందన్నారు... ఈ నెల 28వ తేదీన ఉదయం 11 గంటలకు అసెంబ్లీ ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నట్లు శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు ప్రకటించారు. అమరావతిని రాజధానిగా గుర్తించాలనే అంశంపై ఇప్పటివరకు చట్టపరమైన స్పష్టత లేదని, ఈ లోటును భర్తీ చేసేందుకే ఈ సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు.

విజయవాడ–అమరావతి ప్రాంతమే రాష్ట్ర రాజధానిగా ఉండాలని అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం చేసి, వెంటనే కేంద్ర ప్రభుత్వానికి పంపనున్నట్లు స్పీకర్ అయ్యన్నపాత్రుడు వివరించారు. ?కేంద్ర ప్రభుత్వం కూడా అమరావతిని రాజధానిగా ఆమోదించిందని, అయితే పార్లమెంటులో బిల్లు పాస్ కావాల్సి ఉందని అయ్యన్నపాత్రుడు పేర్కొన్నారు. ఈ నెల 4వ తేదీ వరకు పార్లమెంటు సమావేశాలు ఉన్నందున, రాష్ట్ర అసెంబ్లీ చేసే తీర్మానాన్ని వెంటనే పార్లమెంటులో ప్రవేశపెట్టి చట్టం చేయించేలా నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ చట్టం పూర్తయితే రాజధాని విషయంలో కొందరు చేస్తున్న విమర్శలకు శాశ్వతంగా తెరపడుతుందని స్పీకర్ స్పష్టం చేశారు. గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ ఉత్తర్వుల మేరకు వెలగపూడిలోని అసెంబ్లీ హాల్‌లో ఈ ఆరో సెషన్ జరగనుందని వెల్లడించారు ఏపీ అసెంబ్లీ స్పీకర్ చింతకాయల

## ఏపీ వాసులకు శుభవార్త.. విశాఖకు భారీగా గ్యాస్ నౌకలు




ఏపీ న్యూస్, 26 మార్చి (క్రాంతి న్యూస్): విశాఖపట్నం వాసులకు భారీ ఊరటనే చెప్పాలి. గత కొద్ది రోజులుగా నగరంలో పొంచి ఉన్న వంట గ్యాస్, ఇంధన కొరత భయాలకు తెరదించుతూ భారీ నౌకలు విశాఖ తీరానికి చేరుకున్నాయి. గ్యాస్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందన్న ఆందోళనల నేపథ్యంలో.. 'బిర్చ్' అనే భారీ ఎల్‌పీజీ ట్యాంకర్ విశాఖ హార్బర్ మౌత్‌కు చేరుకోవడం విశేషం. ఈ నౌకలో లక్షలాది టన్నుల వంట గ్యాస్ నిల్వలు ఉండటంతో.. ఇకపై సిలిండర్ల పంపిణీ నిరంతరాయంగా సాగే అవకాశం ఉంది.

వంట గ్యాస్‌తో పాటు రవాణా రంగానికి అత్యంత కీలకమైన పెట్రోల్, డీజిల్ నిల్వలను మోసుకొస్తూ 'ఎంటీ డెట్రాయిట్' అనే మరో చమురు నౌక కూడా విశాఖ పోర్టుకు చేరుకుంది. ఈ రెండు నౌకలు ఒకే సమయంలో రావడం వల్ల ఉత్తరాంధ్ర జిల్లాల ఇంధన అవసరాలకు ఢోకా ఉండదని అధికారులు భావిస్తున్నారు. సాధారణంగా అంతర్జాతీయ పరిణామాలు లేదా రవాణా మార్గాల్లో అడ్డంకులు ఏర్పడినప్పుడు ఇలాంటి కొరత తలెత్తుతుంది. అయితే ఈ నౌకల రాకతో ఆయిల్ కంపెనీలు తమ నిల్వలను భర్తీ చేసుకోనున్నాయి.

విశాఖ జిల్లా యంత్రాంగం, పౌర సరఫరాల శాఖ ఈ ఇంధన నిల్వలపై నిరంతరం నిఘా ఉంచాయి. మార్కెట్‌లో కొందరు కావాలనే కృత్రిమ కొరతను సృష్టించి ధరలు పెంచే అవకాశం ఉన్నందున.. అధికారులు కఠిన చర్యలకు సిద్ధమవుతున్నారు. ఈ భారీ నిల్వలు అందుబాటులోకి రావడంతో గ్యాస్ ఏజెన్సీలు, పెట్రోల్ బంకుల వద్ద సాధారణ పరిస్థితులు నెలకొంటాయి. ప్రజలు భయాందోళనతో ముందస్తుగా స్టాక్ పెట్టుకోవాల్సిన అవసరం లేదని, సరిపడా నిల్వలు ఉన్నాయని పౌర సరఫరాల శాఖ భరోసా ఇస్తోంది. ఈ పరిణామం కేవలం విశాఖకే కాకుండా చుట్టుపక్కల జిల్లాల సరఫరా గొలుసును కూడా బలోపేతం చేయనుంది. పారిశ్రామిక అవసరాలకు కూడా ఈ ఇంధనం ఎంతగానో ఉపయోగపడనుంది.

## మార్కాపురం రోడ్డు ప్రమాదం14కు చేరిన మృతుల సంఖ్య.. మృతుల వివరాలు ఇవే..!



ఏపీ న్యూస్, 26 మార్చి (క్రాంతి న్యూస్): మార్కాపురం సమీపంలోని రాయవరం వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదం తీవ్ర విషాదాన్ని మిగిలించింది. టిప్పర్ లారీ, ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ఢీకొన్న ఘటనలో బస్సులో ఒక్కసారిగా మంటలు చెలరేగి పలువురు ప్రయాణికులు సజీవదహనం అయ్యారు. ఈ ప్రమాదంలో మృతుల సంఖ్య తాజాగా 14కు చేరుకుంది. మరో 28 మంది ప్రయాణికులు గాయపడ్డారు. ప్రమాద తీవ్రత ఎక్కువగా ఉండటంతో కొంతమంది బాధితుల పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. గాయపడిన వారిని తక్షణమే మార్కాపురం ఏరియా ఆస్పత్రికి తరలించి ప్రాథమిక చికిత్స అందిస్తున్నారు. తీవ్ర గాయాలున్న వారిని మెరుగైన వైద్యం కోసం ఒంగోలు, నరసరావుపేట, గుంటూరు ఆస్పత్రులకు తరలించారు.

ప్రమాదం జరిగిన వెంటనే పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. మృతదేహాలను మార్కాపురం ప్రాంతీయ ఆస్పత్రికి తరలించి పోస్టుమార్టం నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు ప్రమాదానికి గల కారణాలను విచారిస్తున్నారు. డ్రైవర్ నిర్లక్ష్యం లేదా అధిక వేగమే కారణమా అన్న దానిపై దర్యాప్తు కొనసాగుతోంది. ఇక మృతులకు ప్రభుత్వం నుండి ఎక్స్‌గ్రేషియా కూడా అందనుంది. మార్కాపురం ఘటనలో బస్సు ప్రమాద ఘటనలో 14కు చేరిన మృతులు..

మృతుల వివరాలు:


1. అంబటి అనిల్ 26 సం. పెద్దరికట్ల, కేకే మెట్ల మండలం..
2. అంబటి అనిల్ కుమారుడు ( 5 నెలల బాబు )
3. బండారు పద్మ (28) కనిగిరి
4. ముత్తంగివెంకటేశ్వర్లు (40)–దాసరికల్లు గ్రామం,ఉదయగిరి మండలం..
5. తమ్మిశెట్టి పిచ్చమ్మ –చల్లసిరలగల గ్రామం, కనిగిరి.
6. తమ్మిశెట్టి రుక్మిణి – చల్లసిరలగల గ్రామం, కనిగిరి.
7. ఉప్పు రమాదేవి. – రంగారెడ్డి పల్లె గ్రామం, కనిగిరి.
8. మహేంద్ర– పొదిలి.
9. ప్రభావతి – పొదిలి.
10. కత్తి జయరాములు, – పొదిలి.
11. ఆత్మకున చిన్న (45) – కనిగిరి.
12. దేవేంద్ర రామయ్య. – కనిగిరి.
13. చైత్ర.
14. జ్యోతి.

## సూక్ష్మ కళాకారుడి భక్తి .. 1,01,001 బియ్యపు గింజలపై 'రామ' నామం..!




ఏపీ న్యూస్, 26 మార్చి (క్రాంతి న్యూస్): ఆంధ్ర భద్రాద్రిగా ప్రసిద్ధి చెందిన గొల్లలమామిడాడ శ్రీ కోదండ రామచంద్రమూర్తి వారి దివ్య కళ్యాణ మహోత్సవములకు 16వ పర్యాయం రామనామ లిఖిత తలంబ్రాలను కళ్యాణ కొబ్బరిబొండాలను సిద్ధం చేశారు. లక్ష వెయ్యి ఒకటి (101001) బియ్యపు గింజలపై రామ నామాన్ని ఎటువంటి సూక్ష్మ పరికరము లేకుండా మార్కరు పెన్ను సహాయముతో తెలుగు, ఇంగ్లీష్, హిందీ భాషలలో లిఖించి సిద్ధం చేశారు. కాకినాడ జిల్లా పెద్దపూడి మండలం గొల్లలమామిడాడ గ్రామానికి చెందిన సూక్ష్మ కళాకారుడు వ్యాయామ దర్శకులు లయన్ ద్వారంపూడి యువ రాజారెడ్డి వీటిని తయారు చేశారు.

ప్రతి సంవత్సరం పరమ పవిత్రమైన ముక్కోటి ఏకాదశి రోజున రామనామ లిఖిత యజ్ఞాన్ని ముక్కోటి ఏకాదశి పర్వదినము రోజు నుండి ప్రారంభించి ప్రతిరోజు ఉదయం సాయంత్రం పూజా కార్యక్రమం అనంతరం బియ్యపు గింజలపై రామ అనే మంత్రాన్ని రాయడం జరుగుతుందని యువ రాజారెడ్డి తెలిపారు. ఈ సంవత్సరం 16వ సారి నిర్విఘ్నముగా ఈ మహా యజ్ఞం జరిగిందని అన్నారు. శ్రీరామనవమి రోజున రాముని కృపతో ఒక లక్ష వెయ్యి ఒక్కటి (101001) బియ్యపు గింజలపై రామా అనే నామాన్ని రాయడం జరిగిందని వివరించారు.



ఈ పవిత్రమైన రామనామ లికిత ఒక లక్ష వెయ్యి ఒక్కటి (101001) తలంబ్రాలను గొల్లల మామిడాడ శ్రీ కోదండ రామచంద్రమూర్తి వారి కళ్యాణ మహోత్సవం లో తలంబ్రాలుగా సమర్పించుట ఆనవాయితీగా జరుగుతుంది. ఈ సదావకాశాన్ని రాముడు కల్పించినట్లు యువ రాజారెడ్డి తెలిపారు. అలాగే రాముని కళ్యాణంలో వినియోగించే కళ్యాణ కొబ్బరి బొండములను సంధ్య డెకరేషన్స్ ఆధ్వర్యంలో కుటుంబ సభ్యుల సహకారంతో సర్వాంగ సుందరముగా శంకు చక్ర నామ సహితముగా సిద్ధం చేసి పెళ్ళికొడుకు రామయ్య, పెండ్లి కుమార్తె సీతమ్మ నామాలను లిఖించి కళ్యాణంలో ఆలయ ధర్మకర్త ద్వారంపూడి రామ మురళీకృష్ణ శ్రీనివాసరెడ్డి దంపతుల సమక్షంలో యువ రాజారెడ్డి సంధ్య దంపతుల కుటుంబ సభ్యులు ఆలయ అర్చకులకు అందజేయడం జరుగుతుంది.

## తరచూ పాల కోసం ఏడుస్తుందని చిన్నారిని చంపేసిన తల్లి..



ఏపీ న్యూస్, 26 మార్చి (క్రాంతి న్యూస్): ఓ కన్న తల్లి.. తల్లి అనే పదానికే మచ్చ తెచ్చేలా వ్యవహరించింది.. తల్లి ఒక బిడ్డకు జన్మనిచ్చిన స్త్రీ, ప్రేమ, సంరక్షణకు ప్రతీకగా చెబుతారు.. ఆమె బిడ్డను పెంచడం ద్వారా లేదా జన్మనివ్వడం ద్వారా నిస్వార్థమైన ప్రేమను అందిస్తుంది.. ఆమె ప్రేమానురాగాలను తెలిపేలా.."తల్లి" అంటే ప్రేమను పంచే దేవతగా పరిగణిస్తారు.. అయితే, తిరుపతి జిల్లా సత్యవేడు మండలంలో ఓ తల్లి తాటకిలా మారిపోయింది.. ఎన్ ఆర్ అగ్రహారంలో చోటు చేసుకున్న విషాద ఘటనకు సంబంధించిన పూర్తి వివరాల్లోకి వెళ్తే..

కన్నబిడ్డ తరచూ పాల కోసం ఏడుస్తుందని బిడ్డను చంపేసింది ఓ కసాయి తల్లి.. ఎన్ అగ్రహారానికి హేమావతికి కొద్ది రోజుల కిందట ఆడబిడ్డ పుట్టింది. బిడ్డ తరచూ పాల కోసం ఏడుస్తూ ఉండడంతో.. నచ్చక ఈ ఘతుకానికి పాల్పడినట్లు నిందితురాలు పోలీసులకు చెప్పినట్లు సమాచారం. ప్రస్తుతం హేమవతి అదుపులోకి తీసుకున్న పోలీసులు అమెను విచారిస్తున్నారు. కొద్ది రోజులుగా భర్తతో సైతం గొడవలు ఉన్నట్లుగా స్థానికులు చెబుతున్నారు.. హేమవతి చెప్పిన కారణం నిజమా లేక ఇంకేదైనా దీని వెనుక కారణాలు ఉన్నాయా..? అనే కోణంలో విచారణ కొనసాగిస్తున్నారు పోలీసులు..

## ఆర్టీసీ బస్ హైజాక్‌కు యత్నం.. విశాఖలో కలకలం




ఏపీ న్యూస్, 26 మార్చి (క్రాంతి న్యూస్): విశాఖ జగదంబ జంక్షన్ వద్ద ఆర్టీసీ బస్సుతో ఓ వ్యక్తి వీరంగం సృష్టించిన ఘటన కలకలం రేపింది. టికెట్ ఇచ్చేందుకు రోడ్డు పక్కన బస్సు ఆపగా డ్రైవర్ కిందకు దిగిన సమయంలో, ఓ అగంతకుడు అకస్మాత్తుగా డ్రైవర్ సీటులోకి ఎక్కి బస్సును నడిపించారు.బస్సులో ప్రయాణికులు ఉన్నప్పటికీ నియంత్రణ లేకుండా దాదాపు కిలోమీటర్ మేర అడ్డంగా నడిపిస్తూ, మార్గమధ్యంలో వాహనాలు, వస్తువులను ఢీకొట్టారు. ఈ ఘటనతో ప్రయాణికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. కొన్ని వాహనాలు దెబ్బతిన్నప్పటికీ, పెద్ద ప్రమాదం తృటిలో తప్పింది.

సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటన స్థలానికి చేరుకుని ఆ వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. అనంతరం డ్రైవర్, కండక్టర్‌లను పోలీసులు

# విధి నిర్వహణలో అంకితభావం చూపిన కార్యదర్శులకు ఘన సన్మానం



గీసుకొండ, 26 మార్చి (క్రాంతి న్యూస్): మండల పరిషత్ కార్యాలయంలో విధులు నిర్వహించి, డిప్యుటేషన్‌పై ఇతర మండలాలకు వెళ్లిన పంచాయతీ కార్యదర్శులకు ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు వారి సేవలను కొనియాడుతూ శాలువాలతో సత్కరించి, జ్ఞాపికలను అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ వెన్న. కృష్ణవేణి మాట్లాడుతూ, మండల అభివృద్ధికి పంచాయతీ కార్యదర్శులు వెన్నెముకలాంటివారు. వారు చూపిన కర్తవ్యనిబద్ధత, అంకితభావం ప్రజాసేవకు నిజమైన నిదర్శనం అని పేర్కొన్నారు. తహసీల్దార్ ఎం.డి. రియాజుద్దీన్ మాట్లాడుతూ, ప్రభుత్వ పథకాలను గ్రామస్థాయికి చేర్చడంలో కార్యదర్శుల పాత్ర అమోఘం. వారి శ్రమ వల్లే ప్రజలకు ఫలాలు చేరుతున్నాయి అని తెలిపారు. ఎంపీఓ పాక శ్రీనివాస్ మాట్లాడుతూ, విధి పట్ల నిబద్ధతతో పని చేసిన వారు ఎక్కడ ఉన్నా తమ ప్రతిభను చాటుతారు. వారి సేవలు తోటి ఉద్యోగులకు స్ఫూర్తిదాయకం అని అన్నారు. కార్యక్రమంలో భాగంగా డిప్యుటేషన్‌పై వెళ్తున్న కార్యదర్శులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ కమలాకర్, ఏపీఓ చంద్రకాంత్, మండల పరిషత్ సిబ్బంది షాజహాన్, రవీందర్ రెడ్డి, ఇతర పంచాయతీ కార్యదర్శులు, కంప్యూటర్ ఆపరేటర్లు పాల్గొన్నారు.

# అంబులెన్స్‌లోనే సుఖ ప్రసవం

## - రక్తహీనత గర్భిణిని కాపాడిన సిబ్బంది



ములుగు, 26 మార్చి (క్రాంతి న్యూస్): ఏటూర్ నాగారం అంబులెన్స్ సిబ్బంది సమయస్ఫూర్తితో వ్యవహరించి, తీవ్ర రక్తహీనతతో బాధపడుతున్న గర్భిణికి అంబులెన్స్‌లోనే సురక్షితంగా ప్రసవం నిర్వహించి తల్లి, శిశువును కాపాడిన ఘటన చోటుచేసుకుంది. వాజేడు మండలం దూలాపురం గ్రామానికి చెందిన గిరిజన మహిళ మోడెం సమ్మక్క (30) ఐదో కానుపుతో గర్భిణిగా ఉందిగర్భధారణ పూర్తి కావడంతో ఆమెకు అకస్మాత్తుగా తీవ్రమైన పురిటి నొప్పులు రావడంతో స్థానిక ఆశా వర్కర్ అంబులెన్స్‌కు సమాచారం అందించారు మొదట ఆమెను వాజేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించగా, పరిస్థితి విషమంగా ఉండటంతో ఏటూరునాగారం ఏరియా ఆసుపత్రికి రిఫర్ చేశారు. అక్కడ వైద్యులు పరీక్షించగా గర్భిణికి కేవలం 6 శాతం మాత్రమే రక్తం ఉండటం, ఉమ్మనీరు తగ్గిపోవడం గుర్తించి, మెరుగైన చికిత్స కోసం ములుగు జిల్లా ఆసుపత్రికి తరలించాలని నిర్ణయించారు ఈ క్రమంలో అంబులెన్స్‌లో తరలిస్తుండగా గోవిందరావుపేట సమీపంలో ఆమెకు నొప్పులు మరింత పెరిగాయి పరిస్థితి అత్యవసరంగా మారడంతో ఈఎంటీ టెక్నీషియన్ శివలింగం ప్రసాద్ చాకచక్యంగా స్పందించి అంబులెన్స్‌లోనే ప్రసవం నిర్వహించారు ఆర్‌సీపీ డాక్టర్ మౌనిక మార్గదర్శకత్వంలో, సిబ్బంది జాగ్రత్తగా వ్యవహరించి గర్భిణికి సురక్షితంగా సుఖ ప్రసవం జరిపారు. ఆరోగ్యవంతమైన మగ శిశువు జన్మించాడు అనంతరం తల్లి, శిశువుకు అవసరమైన ప్రాథమిక చికిత్సలు అందించి ములుగు జిల్లా ఆసుపత్రికి తరలించి వైద్యులకు అప్పగించారు. ఈ ఘటనలో ఈఎంటీ శివలింగం ప్రసాద్, అంబులెన్స్ పైలట్ యాకూబ్ పాషా, ఆశా వర్కర్ శ్రీదేవి కీలక పాత్ర పోషించారు. క్లిష్ట పరిస్థితుల్లోనూ తల్లి, శిశువు ప్రాణాలను కాపాడిన అంబులెన్స్ సిబ్బందిపై స్థానికులు ప్రశంసలు కురిపిస్తున్నారు.

# కాలనీ సమస్యలపై డిప్యూటీ కమిషనర్ ను కలసిన కాలనీ ప్రెసిడెంట్ సందిరి గోవర్ధన్ రెడ్డి



కుత్బుల్లాపూర్, 26 మార్చి (క్రాంతి న్యూస్): డిప్యూటీ కమిషనర్ ను కాలనీలలో శానిటేషన్ గురించి తన ఛాంబర్లో అన్ని కాలనీల ప్రతినిధులను ఆహ్వానించి కాలనీలోని అందరి సమస్యల గురించి తెలుసుకొని వాటికి సంబంధించిన విషయాలు చర్చించి తప్పకుండా పరిష్కారం చేస్తానని చాలా సానుకూలంగా స్పందించారు. వారానికి రెండు కాలనీలలో ప్రజలతో వారి వద్దకు వెళ్ళి మీటింగ్ నిర్వహించి సమస్యలకు పరిష్కారం దిశగా ముందుకు వెళ్దామని హామీ ఇచ్చారు. అపర్ణ సెరినిటీ అపార్ట్మెంట్ సమీపంలో రోడ్ పైన ముళ్ళ పొదలు మట్టి కుప్పలు తో ప్రయాణికులకు చాలా ఇబ్బంది ఉన్నది అని చెప్పగానే వెంటనే మున్సిపల్ (ఎస్ ఎఫ్ ఏ ) కుమార్ ని పంపించి జెసిపిడ టిఫర్ పంపించి రోడ్డు ను నీట్ గా చూపించారు. వారు తీసుకున్న చొరవకు చేసిన సహాయానికి వారికి అందరం కలసి ధన్యవాదాలు తెలుపుతున్నాము. అని అన్నారు ఈ కార్యక్రమంలో ఎంఎన్ రెడ్డి నగర్ కాలనీ శివాలయం వనమాస్ సోలాయిరీ విల్లాస్ అధ్యక్షులుసందిరి. గోవర్ధన్ రెడ్డి, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు

# గాలికుంటు వ్యాధి టీకాల శిబిరం

## -పాడి రైతులకు అవగాహన కార్యక్రమం





గీసుకొండ, 26 మార్చి (క్రాంతి న్యూస్): దశ్రుతండా గ్రామ పంచాయతీ పరిధిలోని మంగళ తండాలో 99 రోజుల ప్రగతి ప్రణాళికలో భాగంగా గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ కేలోతు అమృత అధ్యక్షత వహించగా, జిల్లా కలెక్టర్ డా. సత్య శారద ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గాలికుంటు వ్యాధి వల్ల పాడి రైతులకు కలిగే నష్టాలను వివరించి, పశువుల ద్వారా మానవాళికి కలిగే లాభాలను రైతులకు అర్థమయ్యేలా తెలియజేశారు. జిల్లా పశు వైద్య మరియు పశుసంవర్ధక శాఖాధికారి డా. ఎం. బాలకృష్ణ మాట్లాడుతూ వ్యాధి లక్షణాలు, చికిత్స, నివారణ చర్యలపై విపులంగా అవగాహన కల్పించారు. ఈ శిబిరంలో పాడి పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు అందించడంతో పాటు, లేగదూడలు మరియు పెద్ద పశువులకు ఏలిక మందులు ఇచ్చారు. అలాగే రైతులకు 75% సబ్సిడీపై పశుగ్రాస విత్తనాలు పంపిణీ చేశారు. గాలికుంటు వ్యాధి పశువుల పాల ఉత్పత్తిని గణనీయంగా తగ్గించడంతో పాటు, పాడి రైతులకు ఆర్థికంగా నష్టాలను కలిగిస్తుంది. ఈ వ్యాధి వైరస్ ద్వారా వ్యాప్తి చెందుతూ, పశువుల మూత్రం, చొంగా, పాలు ద్వారా ఇతర పశువులకు సోకుతుంది. ముఖ్యంగా మార్చి, ఏప్రిల్, ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లో ఈ వ్యాధి ఎక్కువగా కనిపిస్తుందని అధికారులు తెలిపారు. శిబిరంలో భాగంగా మొత్తం 115 పశువులకు టీకాలు అందించినట్లు స్థానిక పశు వైద్య అధికారి డా. గైని శ్రీనివాస్ వెల్లడించారు. అలాగే గాలికుంటు వ్యాధిపై అవగాహన కల్పించేందుకు ప్రచార వాహనాన్ని కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ వాహనం జిల్లా వ్యాప్తంగా గ్రామాల్లో తిరుగుతూ రైతులకు అవగాహన కల్పించనుంది. ఈ కార్యక్రమంలో గీసుకొండ పశు వైద్య అధికారి డా. శ్రీకాంత్ రెడ్డి, కొమ్మాల పశు వైద్య అధికారి డా. గైని శ్రీనివాస్, డా. రాధిక, సిబ్బంది చిరంజీవి, సుమన్, చందు, జితేందర్, గోపాలమిత్రులు ఇస్మాయిల్, రమేష్, ప్రజా ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

# డిఎం అండ్ హెచ్ ఓ కార్యాలయంలో సూపరిండెండెంట్ కు వినతి పత్రం అందజేసిన రామ రాజేష్ ఖన్నా

## -ఆరు నెలల పెండింగ్ వేతనాలు తక్షణమే చెల్లించాలి





NHM CONTRACT & OUTSOURCING EMPLOYEES UNION
TELANGANA STATE COUNCIL
Regd. No. H-52, Affiliated to AITUC

President : M. NARSIMHA M.A. LLB, Cell: 90599 64966
Working President : S.BALASUBRAMANYAM M.Com, Cell: 9885868497
General Secretary : R. RAJESH KHANNA, Cell: 9676169919
Joint Secretary : GANGARABOINA JYOTHI, Cell: 8978155594

Ref. No. Date : 26-03-2026

శ్రీయుత గౌరవనీయులైన డి.ఎమ్.& హెచ్.ఓ. వరంగల్ గారికి

ఆర్యా !

విషయం : ఎన్.హెచ్.ఎమ్. పనిచేస్తున్న కాంట్రాక్ట్ & ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు రావలసిన 6 నెలల వేతనాలు 28 మార్చి-2026 లోపు వేతనాలు చెల్లించాలని లేని పక్షంలో 29 మార్చి 2026 ఆదివారం నాడు ఇందిరాపార్క్ వద్ద మహాధర్నా చేయుట విషయం గూర్చి !

NHM ఉద్యోగుల ముఖ్యమైన డిమాండ్లు :

1. NHM లో పనిచేస్తున్న ఉద్యోగులందరికి క్యాడర్ ఫిక్సేషన్ చేసి రేగ్యులర్ ఉద్యోగుల బేసిక్ పే ఇవ్వాలి.
2. తెలంగాణ రాష్ట్రంలో వివిధ శాఖలో ఏ విధంగా అయితే ఉద్యోగులకు సమాన పనికి సమాన వేతనము చెల్లిస్తున్నారో అదే విధంగా NHM లో పనిచేస్తున్న ఉద్యోగులకు కూడ సమాన పనికి సమాన వేతనం చెల్లించాలి.
3. NHM లో 2018 నుండి ఇప్పటి వరకు అన్ని క్యాడర్ ఉద్యోగులందరికి 510 జి.ఓ. ప్రకారం జీతాలు విడుదల చేయ్యాలి.
4. NHM మహిళ ఉద్యోగులకు వేతనంతో కూడిన 180 రోజుల ప్రసూతి సెలవులు మంజూరు చేయాలి.
5. ఏజన్సీ (దళారి వ్యవస్థ) రద్దు చేయాలి. ఉద్యోగులకు ప్రత్యేక కార్పోరేషన్ ఏర్పాటు చేసి ఉద్యోగులకు ప్రతి నెల 5వ తేదీలోపు వేతనాలు పెంచి చెల్లించాలి.
6. NHM ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలి, ఇటీవల NHM ఉద్యోగులను సస్పెండ్ చేయడం విధుల నుంచి తోలగించడాన్ని నిరసిస్తూ వారిని మళ్ళీ విధులలోనికి తీసుకోవాలని అదే విధంగా ఉద్యోగ భద్రత కల్పించాలి.
7. NHM ఉద్యోగులకు ఇతర రాష్ట్రాలలో క్రమబద్ధీకరణ చేసిన విధంగానే తెలంగాణ NHM ఉద్యోగులను కూడ క్రమబద్ధీకరించాలి.

పై సమస్యలన్నియు తక్షణమే పరిష్కరించి ఉద్యోగులకు వెంటనే 6 నెలల వేతనాలు అనగా సెప్టెంబర్, అక్టోబర్, నవంబర్, డిసెంబర్, జనవరి మరియు ఫిబ్రవరి చెల్లించగలరని మనవి చేస్తున్నాము. జీతాలు చెల్లించలేని పక్షాన ఉద్యోగులందరము 17వ మార్చి 2026 రోజు నుండి 28 మార్చి 2026 వరకు రాష్ట్రవ్యాప్తంగా నల్ల రిబ్బన్ ధరించి మధ్యాహ్నం భోజన సమయంలో నిరసన కార్యక్రమము [illegible]
కావున 28 మార్చి 2026 లోపు ఉద్యోగులకు [illegible] 6 నెలల జీత భత్యలు చెల్లించాలని డిమాండ్ చేస్తున్నాము. 29 మార్చి 2026 ఆదివారం రోజున [illegible] గం 10-30 [illegible] హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద మహాధర్నా నిర్వహించడం జరుగుతుంది.
కావున NHM ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని [illegible] జయప్రదం చేయగలరని కోరుచున్నాము.

26 MAR 2026

యం. నర్సింహ, రాష్ట్ర ప్రెసిడెంట్
యస్. బాలసుబ్రమణ్యం, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్
రామ రాజేష్ ఖన్నా, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి
గంగరబోయిన జ్యోతి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి

వరంగల్, 26 మార్చి (క్రాంతి న్యూస్): డీఎం అండ్ హెచ్ ఓ కార్యాలయంలో ఆఫీస్ సూపరిండెండెంట్ అనిల్ కుమార్ కు వినతి పత్రాన్ని జాతీయఆరోగ్య మిషన్ కాంట్రాక్ట్,ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా అందజేశారు. ఈసందర్భంగా రామ రాజేష్ ఖన్నా మాట్లాడుతూ సుప్రీం కోర్టు తీర్పుప్రకారం పనికి సమాన వేతనం ఇవ్వాలని పేర్కొన్నారు.గత సంవత్సరం సెప్టెంబర్ నుండి ఈ సంవత్సరం ఫిబ్రవరి వరకు ఆరునెలలుగా వేతనాలు అందకపోవడంతో ఉద్యోగుల పరిస్థితి దయనీయంగా మారిందన్నారు.ఇంటి కిరాయిలు,పిల్లల బడి ఫీజులు,ఈఎంఐలు,కుటుంబ పోషణ నిర్వహించడం కష్టంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం వెంటనే పెండింగ్ వేతనాలు విడుదల చేయాలని,ప్రతి నెల 5వ తేదీ లోపు ఉద్యోగులకు వేతనాలు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను యథావిధిగా కాంట్రాక్ట్‌లో కొనసాగించాలని,ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వమే నేరుగా ఉద్యోగులకు వేతనాలు చెల్లించాలని కోరారు.మహిళా ఉద్యోగులకు 180 రోజుల వేతనంతో ప్రసూతి సెలవులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.పై సమస్యలను తక్షణమే పరిష్కరించకపోతే ఈ నెల 29న ఆదివారం రోజున ఇందిరా పార్క్ వద్ద మహా ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో అజ్మీర్ విజయ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదవశాత్తు విద్యార్థి మృతి



గీసుకొండ, 26 మార్చి (క్రాంతి న్యూస్): గొర్రెకుంట గ్రామానికి చెందిన 10వ తరగతి విద్యార్థి లాదేళ్ల అక్షయ్ (15) ప్రమాదవశాత్తు మృతి చెందిన ఘటన విషాదాన్ని కలిగించింది. గురువారం ఉదయం సుమారు 7 గంటలకు అక్షయ్, శశాంత్ కుమార్‌తో కలిసి ఆటో (టీఎస్ 03 యూబీ 2505)లో వెళ్లి, మార్గమధ్యంలో ఆటో నడిపే ప్రయత్నంలో అజాగ్రత్తగా మలుపు తిప్పడంతో వాహనం అదుపుతప్పి కిందపడింది. ఈ ప్రమాదంలో అక్షయ్‌కు తీవ్ర గాయాలు కాగా, శశాంత్ కుమార్‌కు ఎడమ కాలుకు గాయం అయింది. వెంటనే వారిని ఎంజిఎం ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ అక్షయ్ గురువారం రాత్రి 10 గంటలకు మృతి చెందాడు. మృతుడి తండ్రి ప్రవీణ్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామని గీసుకొండ సిఐ,డి. విశ్వేశ్వర్ తెలిపారు.

# అతివేగంగా వాహనాలు నడపవద్దు

## -ఎస్ఐ వీరన్న




మద్దిరాల, 26 మార్చి (క్రాంతి న్యూస్): ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా, మద్దిరాల మండల కేంద్రంలో, ఆటో స్టాండ్ వద్ద అరైవ్ ఆలైవ్, రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించి.ఆటో డ్రైవర్లకు మరియు ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన, చర్యల గురించి డ్రైవర్లకు,ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ వీరన్న మాట్లాడుతూ రోడ్డు ప్రయాణ సమయంలో ప్రజలు ముందస్తు, జాగ్రత్తలు పాటించడం ద్వారానే ప్రమాదాలు, నివారించవచ్చునని తెలిపారు. రోడ్డుపై ప్రయాణించే ప్రతి ఒక్కరూ బాధ్యతగా నడుచుకోవాలని రోడ్డు నియమ నిబంధనలను,పాటించాలని కోరారు. ఇతర వాహనాలను ఓవర్ టేక్ చేసేటప్పుడు జాగ్రత్తగా వెళ్ళాలి, అతి వేగంగా వాహనాలు నడపవద్దు అని కోరారు.ఈ కార్యక్రమం లో స్టేషన్ సిబ్బంది మరియు ఆటో డ్రైవర్స్, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి అండగా ఉంటాం

## మున్సిపల్ చైర్మన్ తూనం శ్రావణ్ కుమార్



తొర్రూరు, 26 మార్చి (క్రాంతి న్యూస్): చేపల వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు వల చిక్కుకొని మృతి చెందిన మత్స్య కార్మికుడు కుటుంబాన్ని ఆదుకుంటామని మున్సిపల్ చైర్మన్ తూనం శ్రావణ్ కుమార్ అన్నారు. పట్టణానికి చెందిన మత్స్య కార్మికుడు అలువాల మురళి గురువారం తొర్రూరు పెద్ద చెరువులో చేపల వేటకు వెళ్లి వల చిక్కుకొని మృతిచెందగా మున్సిపల్ వైస్ చైర్మన్ సోమ రజిని రాజశేఖర్,స్థానిక నాయకులతో కలిసి భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం మృతుడి సోదరుడు,ముదిరాజ్ మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శి అలువాల సోమయ్య, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా చైర్మన్ శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ చేపల వేటకు వెళ్లి అనేకమంది మత్స్య కార్మికులు బారిన పడుతున్నారని, తొర్రూరు పెద్ద చెరువులో చేపల వేటకు వెళ్లి వలలో చిక్కుకొని ప్రమాదవశాత్తు మురళి మృతి చెందడం బాధాకరమన్నారు. పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, టిపిసిసి ఉపాధ్యక్షురాలు హనుమాన్ల ఝాన్సీ రెడ్డి సహకారంతో బాధిత కుటుంబాన్ని ఆదుకుంటామని తెలిపారు. మత్స్య శాఖ నుంచి పరిహారం అందేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో 10వ వార్డు కౌన్సిలర్ ముద్దసాని సురేష్,మాజీ వైస్ చైర్మన్ జీనుగ సురేందర్ రెడ్డి, నాయకులు తాళ్లపల్లి బిక్షం గౌడ్, వెలుగు మహేశ్వరి,చిదురాల రవి, జంజిరాల మనోహర్, తూర్పాటి రాంబాబు,చంటి తదితరులు పాల్గొన్నారు.

# చర్లపాలెం గ్రామంలో భద్రతకు పెద్ద అడుగు



చర్లపాలెం, 26 మార్చి (క్రాంతి న్యూస్): చర్లపాలెం గ్రామాన్ని మరింత సురక్షితంగా మార్చే దిశగా ఒక ముఖ్యమైన నిర్ణయం తీసుకొని, గ్రామంలోని కీలక ప్రాంతాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడం జరిగింది. గ్రామంలో శాంతి భద్రతలను పరిరక్షించేందుకు, నేరాలను అరికట్టేందుకు ఈ చర్య ఎంతో ఉపయోగపడనుంది.ఈ కార్యక్రమాన్ని తొర్రూర్ ఎస్సై ఉపేందర్ , చర్లపాలెం గ్రామ సర్పంచ్ ధర్మారపు మహేందర్ ఉప సర్పంచ్ జీనుగా రవీందర్ రెడ్డి గ్రామ కార్యదర్శి అశోక్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో విజయవంతంగా నిర్వహించారు. గ్రామ అభివృద్ధి కోసం అధికారులు, ప్రజాప్రతినిధులు, దాతలు కలిసి పనిచేయడం అభినందనీయం. సీసీ కెమెరాల ఏర్పాటు ద్వారా గ్రామంలో జరిగే ప్రతి కార్యకలాపంపై పర్యవేక్షణ సాధ్యమవుతుంది. ఇది కేవలం భద్రతకే కాకుండా ప్రజల్లో బాధ్యతను పెంచి, గ్రామాన్ని శాంతియుతంగా నిలబెట్టేలా చేస్తుంది. ఈ కార్యక్రమంలో పెరటి యాకూబ్ రెడ్డి , ఇందిరమ్మ కమిటీ అధ్యక్షుడు బిరెల్లి మహేందర్ రెడ్డి , జీనుగా అనంత రెడ్డి కాలుసాని సుధాకర్ రెడ్డి , యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు చీకటి అజయ్ గౌడ్ , మాజీ ఉపసర్పంచ్ ధర్మారపు శ్రీను ధర్మారపు నాగయ్య సభ్యులు ధర్మారపు యాకయ్య పులిగుజ్జ యాకయ్య గజ్జి యాకన్న చిట్టి మల్ల కిరణ్ దర్శనాల మహేందర్ , నక్క మహేందర్ కర్ర రామ్మోహన్ రెడ్డి , సముద్రాల సోమయ్య పెరటి గంగాధర్ రెడ్డి నక్క నరేష్ తదితర ప్రముఖులు పాల్గొన్నారు. అలాగే ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ మద్దతును తెలియజేశారు. గ్రామ భద్రత కోసం తీసుకున్న ఈ నిర్ణయాన్ని అందరూ స్వాగతిస్తూ, భవిష్యత్తులో కూడా ఇలాంటి అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగాలని ఆకాంక్షించారు.



# పావురాళ్ల విసర్జన, రెక్కల ధూళితో శ్వాసకోశ సమస్యలు..

## జాగ్రత్తలు పాటించాల్సిందేనంటున్న నిపుణులు



హెల్త్ న్యూస్, 26 మార్చి (క్రాంతి న్యూస్): దేశంలోని అనేక పట్టణాల్లో పావురాలు బాల్కనీలు, టెర్రేసులు, భవనాల అంచుల్లో సాధారణంగా కనిపిస్తాయి. కొన్ని ప్రాంతాల్లో వాటికి ఆహారం పెట్టడం రోజువారీ ఆచారంగా కూడా మారింది. అయితే, పావురాల విసర్జన (డ్రాపింగ్స్)తో దీర్ఘకాలం పాటు కలిసి ఉండటం ఆరోగ్యానికి, ముఖ్యంగా ఊపిరితిత్తులకు తీవ్రమైన ప్రమాదాన్ని కలిగించవచ్చని వైద్యులు హెచ్చరిస్తున్నారు. వైద్య పరిశోధనల ప్రకారం, ఎండిపోయిన పావురాల విసర్జన, రెక్కల నుంచి వచ్చే ధూళిలో సూక్ష్మ ప్రోటీన్లు, ఫంగస్, అలెర్జీ కారకాలు ఉంటాయి. ఇవి గాలిలో కలిసినప్పుడు మళ్లీ మళ్లీ శ్వాస ద్వారా శరీరంలోకి చేరితే హైపర్‌సెన్సిటివిటీ న్యూమోనిటిస్ అనే ఊపిరితిత్తుల సమస్యను ప్రేరేపిస్తాయి. దీర్ఘకాలంలో ఈ ఇన్‌ఫ్లమేషన్ కారణంగా ఊపిరితిత్తుల్లో శాశ్వత గాయాలు (పల్మనరీ ఫైబ్రోసిస్) ఏర్పడే ప్రమాదం ఉంది.

ఇంటర్‌స్టీషియల్ లంగ్ డిసీజ్ వచ్చే అవకాశం..

పట్టణాల్లో పావురాల సంఖ్య పెరుగుతున్న కొద్దీ ఈ ప్రమాదం కూడా పెరుగుతోందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఇంటర్‌స్టీషియల్ లంగ్ డిసీజ్ ఉన్న రోగుల్లో పక్షులతో సంబంధం ఉన్న అలెర్జీలు, ముఖ్యంగా పావురాల విసర్జన కారణంగా వచ్చే అలెర్జీలు ప్రధాన కారణాల్లో ఒకటిగా గుర్తించబడ్డాయి. అయితే ప్రతి ఒక్కరికీ ఈ సమస్య రావాల్సిన అవసరం లేదు. కానీ అలెర్జీలు ఉన్నవారు లేదా రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్నవారిలో ఈ ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. కాబట్టి ప్రమాదాలను అర్థం చేసుకుని, ఇంట్లో సరైన పరిశుభ్రత పాటించడం ద్వారా ఊపిరితిత్తుల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చునని వైద్యులు చెబుతున్నారు. పావురాల విసర్జన ఊపిరితిత్తులపై తీవ్ర ప్రభావం చూపుతుంది. పావురాల వల్ల కాకుండా వాటి విసర్జనలో ఉండే సూక్ష్మ కణాల వల్లే అసలు ప్రమాదం ఉంటుంది. ఎండిపోయిన విసర్జన ధూళిగా మారి గాలిలోకి ఎగిరిపోతుంది. ఈ ధూళిలో పక్షి ప్రోటీన్లు, బ్యాక్టీరియా, ఫంగల్ స్పోర్స్ ఉండి, ఇవి శ్వాస ద్వారా ఊపిరితిత్తుల్లోకి చేరతాయి. దీని వల్ల హైపర్‌సెన్సిటివిటీ న్యూమోనిటిస్ అనే ఇన్‌ఫ్లమేటరీ సమస్య ఉత్పన్నమవుతుంది.

ఊపిరితిత్తుల్లో ఇన్‌ఫెక్షన్..

పరిశోధనల ప్రకారం, పక్షుల వల్ల వచ్చే అలెర్జీలు ఈ వ్యాధికి ముఖ్య కారణంగా ఉన్నాయి. ఇంటర్‌స్టీషియల్ లంగ్ డిసీజ్ కేసుల్లో గణనీయమైన శాతం పక్షుల యాంటీజెన్లకు గురైన వారిలోనే కనిపించినట్లు అధ్యయనాలు చెబుతున్నాయి. అంతేకాకుండా పావురాలు సహా పక్షుల రెక్కలు, విసర్జనలోని ప్రోటీన్లకు అలెర్జీగా ఏర్పడే ఒక ప్రత్యేక పరిస్థితిని బర్డ్ ఫాన్సియర్స్ లంగ్ అని అంటారు. ఈ పరిస్థితిలో శరీర రోగనిరోధక వ్యవస్థ అధికంగా స్పందించి ఊపిరితిత్తుల్లో ఇన్‌ఫ్లమేషన్ కలిగిస్తుంది. దీర్ఘకాలం ఈ పరిస్థితే కొనసాగితే, ఊపిరితిత్తుల్లో శాశ్వత గాయాలు ఏర్పడి శ్వాస తీసుకోవడం కష్టమవుతుంది. ఇది కేవలం పక్షులను పెంచేవారికే కాకుండా, నగరాల్లో నివసించే సాధారణ ప్రజలకు కూడా ప్రమాదమేనని వైద్యులు సూచిస్తున్నారు. ఇక ఈ వ్యాధి ప్రారంభ లక్షణాలు గుర్తించడం కష్టమని వైద్యులు తెలియజేస్తున్నారు. ఈ వ్యాధి ప్రారంభంలో సాధారణ జలుబు లేదా శ్వాస సంబంధ సమస్యలా కనిపిస్తుంది. ఎడతెరపి లేకుండా పొడి దగ్గు, శారీరక శ్రమ సమయంలో ఊపిరి తీసుకోవడంలో ఇబ్బంది, ఛాతిలో బిగుతుగా ఉండటం, అలసట, తేలికపాటి జ్వరం లేదా ఫ్లూ వంటి లక్షణాలు కనిపిస్తాయి. ఈ లక్షణాలను నిర్లక్ష్యం చేస్తే పరిస్థితి తీవ్రతరమై ఊపిరితిత్తుల్లో శాశ్వత నష్టం కలిగే అవకాశం ఉంది. తొందరగా కారణాన్ని తొలగిస్తే పరిస్థితి మెరుగుపడే అవకాశం ఉందని వైద్యులు చెబుతున్నారు.


పట్టణాల్లో మరింత ప్రమాదం..

పట్టణాల్లో ఈ ప్రమాదం మరింతగా పెరుగుతోందని అధ్యయనాలు చెబుతున్నాయి. పట్టణాల్లో ఉన్న ఎత్తైన భవనాలు పావురాళ్లకు గూళ్లు కట్టడానికి అనుకూలంగా ఉంటాయి. ప్రజలు తరచుగా ఆహారం వేయడం వల్ల పావురాల సంఖ్య పెరుగుతోంది. దీంతో బాల్కనీలు, కిటికీలు, పైకప్పులు, ఏసీ యూనిట్లపై విసర్జన ఎక్కువగా పేరుకుపోతుంది. ఎండిపోయిన తర్వాత ఇవి ధూళిగా మారి గాలిలో వ్యాపిస్తాయి.ఆస్తమా, అలర్జీలు లేదా తక్కువ ఇమ్యూనిటీ ఉన్నవారు ఈ ప్రభావానికి ఎక్కువగా గురయ్యే అవకాశం ఉంది. పావురాల వల్ల కలిగే ఆరోగ్య సమస్యలపై కోర్టులు, పర్యావరణ సంస్థలు కూడా దృష్టి సారించడం ప్రారంభించాయి. అలాగే ఊపిరితిత్తుల ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ఇంట్లో కొన్ని జాగ్రత్తలు పాటించాల్సిన అవసరం ఉందని వైద్యులు సూచిస్తున్నారు.

జాగ్రత్తలను పాటించాలి..

పావురాల విసర్జనకు దగ్గరగా ఉండడం తగ్గించాలి. ఇది ముఖ్యంగా పాటించాల్సిన జాగ్రత్తల్లో ముఖ్యమైనది. బాల్కనీలు, కిటికీల వద్ద బర్డ్ నెట్స్ లేదా స్పైక్స్ అమర్చాలి. ఇళ్ల దగ్గర పావురాలకు ఆహారం వేయడం మానుకోవాలి. విసర్జన శుభ్రం చేసే సమయంలో గ్లౌవ్స్, మాస్క్ ఉపయోగించాలి. డ్రైగా ఊడ్చకుండా, తడి విధానంతో శుభ్రం చేయాలి. ఇంటి పరిశుభ్రత, గాలి ప్రసరణ మెరుగుపరచాలి. దగ్గు, ఊపిరితిత్తుల సమస్యలు కొనసాగితే వెంటనే వైద్యులను సంప్రదించాలి. పట్టణ జీవనంలో పావురాలు సహజ భాగంగా కనిపించినా, వాటి విసర్జన ఆరోగ్యానికి దాగి ఉన్న ప్రమాదాలను కలిగిస్తుంది. సరైన అవగాహనతో పాటు ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటే ఈ ప్రమాదాన్ని గణనీయంగా తగ్గించుకోవచ్చు. ఇంటి పరిశుభ్రతను కాపాడుతూ, పావురాల విసర్జనకు దూరంగా ఉండటం ద్వారా ఊపిరితిత్తుల ఆరోగ్యాన్ని రక్షించుకోవచ్చని వైద్యులు తెలియజేస్తున్నారు.

# ఉదయం నిద్ర లేచిన వెంటనే కీళ్లు గట్టిగా అనిపిస్తున్నాయా.. అయితే జాగ్రత్త




హెల్త్ న్యూస్, 26 మార్చి (క్రాంతి న్యూస్): ఉదయం నిద్ర లేచిన వెంటనే కీళ్లలో గట్టితనంగా (స్టిఫ్‌నెస్) అనిపించడం చాలా మందికి జరుగుతూ ఉంటుంది. అందరికీ ఇది సాధారణ సమస్యగా కనిపించవచ్చు. అయితే కీళ్లల్లో గట్టితనంగా అనిపించడం వెనుక కారణాలు ఉంటాయని ఈ కారణాలు ఏమిటో తెలుసుకోవడం చాలా అవసరమని వైద్యులు చెబుతున్నారు. ఒక అధ్యయనం ప్రకారం, 45 సంవత్సరాల పైబడిన వారిలో సుమారు 47% మంది కీళ్ల నొప్పి, 31% మంది వెన్నునొప్పి, 20% మంది కాళ్ల కీళ్ల నొప్పులతో బాధపడుతున్నట్లు వెల్లడైంది. దీని ద్వారా కీళ్ల సమస్యలు ఎంత విస్తృతంగా ఉన్నాయో అర్థమవుతోంది. నిద్ర సమయంలో శరీరం ఎక్కువసేపు కదలిక లేకుండా ఉండటం వల్ల కండరాలు గట్టిపడటం సహజం. అందువల్ల ఉదయం కొద్దిసేపు కీళ్లలో గట్టితనం అనిపించవచ్చు. అయితే ఈ గట్టితనం ఎంతసేపు కొనసాగుతుందన్నది ముఖ్యమైన విషయం. ఎక్కువసేపు కొనసాగితే అది సాధారణం కాదని, ఆస్టియో ఆర్థ్రైటిస్ వంటి సమస్యలకు సంకేతంగా ఉండవచ్చునని వైద్యులు తెలియజేస్తున్నారు.

కారణాలు ఇవే..

ఆస్టియో ఆర్థ్రైటిస్ అనేది కీళ్ల మధ్య ఉండే కార్టిలేజ్ (మృదువైన పొర) క్రమంగా దెబ్బతినడం వల్ల ఏర్పడే సమస్య. కార్టిలేజ్ తగ్గిపోతే ఎముకలు ఒకదానికొకటి రుద్దుకుని నొప్పి కలిగిస్తాయి. ముఖ్యంగా 45-50 ఏళ్ల మధ్య వయస్సు ఉన్న మహిళల్లో, ముఖ్యంగా మెనోపాజ్ తర్వాత ఈ సమస్య ఎక్కువగా కనిపిస్తుందని పరిశోధనలు చెబుతున్నాయి. కార్టిలేజ్ దెబ్బతినడం కీళ్లు సజావుగా పనిచేయడాన్ని అడ్డుకుంటుంది. దీనివల్ల కీళ్లలో గట్టితనం ఏర్పడుతుంది. కీళ్లలో ఇన్ఫ్లమేషన్ పెరగడం కూడా గట్టితనానికి కారణమవుతుంది. ఇది వ్యాధి తీవ్రతను పెంచుతుంది. జాయింట్లలో ఉండే లూబ్రికేషన్ తగ్గిపోవడం వల్ల కదలిక సరిగా ఉండదు. ఇది షాక్ అబ్సార్బర్‌లా పనిచేసే ద్రవం తగ్గిపోవడం వల్ల జరుగుతుంది. ఎముకల్లో మార్పులు, బోన్ స్పర్స్ ఏర్పడటం వల్ల కీళ్ల కదలిక కష్టమవుతుంది. వయస్సు పెరగడం, ముఖ్యంగా మెనోపాజ్ సమయంలో ఎముకల బలహీనత వల్ల కూడా కీళ్ల సమస్యలు వస్తాయి. వీటితో పాటు కీళ్లల్లో గట్టితనానికి ఇతర కారణాలు కూడా ఉండవచ్చునని వైద్యులు చెబుతున్నారు.

లక్షణాలు తీవ్రం అయితే జాగ్రత్త పడాల్సిందే..

రుమటాయిడ్ ఆర్థ్రైటిస్ అనే ఆటోఇమ్యూన్ వ్యాధి కీళ్ల నొప్పి, వాపు, గట్టితనానికి కారణమవుతుంది. ఫైబ్రోమయాల్జియా అనే దీర్ఘకాలిక సమస్య వల్ల నొప్పి, అలసట ఎక్కువగా ఉంటాయి. విటమిన్ ఐ లోపం కూడా కీళ్ల ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తుంది. తప్పు భంగిమ (పోష్చర్) లేదా ఎక్కువసేపు కూర్చోవడం వల్ల కండరాలు కుదించి ఉదయం గట్టితనం పెరుగుతుంది. ఇక ఉదయం ఈ గట్టితనం 30 నిమిషాలకంటే ఎక్కువసేపు కొనసాగితే, కీళ్లలో వాపు, ఎర్రబడటం, వేడి అనిపించినా, రోజువారీ పనులు చేయడంలో ఇబ్బంది కలిగినా, అకస్మాత్తుగా లక్షణాలు తీవ్రతరం అయినా వెంటనే వైద్యుడిని సంప్రదించాలి. సరైన నిర్ధారణ కోసం వైద్యులు క్లినికల్ పరీక్షలు, స్కానింగ్ వంటి పద్ధతులను ఉపయోగిస్తారు. వ్యాయామం, బరువు నియంత్రణ వంటి జీవనశైలి మార్పులు నొప్పిని తగ్గించడంలో సహాయపడతాయి. పెయిన్ మేనేజ్‌మెంట్ విధానాలు, ఫిజియోథెరపీ, అవసరమైన మందులు ఉపయోగపడతాయి. ఉదయం కీళ్ల గట్టితనం తరచుగా అనిపిస్తే దాన్ని నిర్లక్ష్యం చేయకూడదు. కారణం తెలియకపోయినా, సమస్య కొనసాగితే వెంటనే వైద్యుల్ని సంప్రదించడం మంచిది. ముందుగానే గుర్తిస్తే ఆస్టియో ఆర్థ్రైటిస్ వంటి సమస్యలను నియంత్రించుకోవచ్చునని వైద్యులు తెలియజేస్తున్నారు.



క్రాంతి KR TV శుక్రవారం 27 మార్చి 2026

# క్రీడలు

epaper.krtvnews.com



## ఆర్సీబీ విక్రయంపై విజయ్ మాల్యా ఎమోషనల్ పోస్ట్



స్పోర్ట్స్ న్యూస్, 26 మార్చి (క్రాంతి న్యూస్): ఐపీఎల్ చరిత్రలో అత్యధిక ఫ్యాన్ బేస్ ఉన్న జట్లలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఒకటి. గత సీజన్ వరకు ఆ జట్టు కప్ కొట్టలేదనే ఇక అపవాదు ఉండగా.. 2025 లో కప్ గెలిచి అందరి నోర్లు ముయించింది. అనంతరం 2026 సీజన్ ముందు ఎవరూ ఊహించని విధంగా.. ఆర్సీబీని కొత్త యాజమాన్యం కొనుగోలు చేసింది. దీంతో అత్యంత ఖరీదైన ఫ్రాంచైజీగా రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు సరికొత్త రికార్డు సృష్టించడంపై ఆ జట్టు మాజీ అధినేత విజయ్ మాల్యా స్పందించారు. ఆదిత్య బిర్లా గ్రూప్ నేతృత్వంలోని కన్సార్టియం ఏకంగా 1.78 బిలియన్ డాలర్లకు (సుమారు రూ. 16,500 కోట్లు) ఈ ఫ్రాంచైజీని కొనుగోలు చేసిన నేపథ్యంలో విజయ్ మాల్యా సోషల్ మీడియా వేదికగా ఒక భావోద్వేగపూరిత పోస్ట్ చేశారు. ఈ చారిత్రాత్మక ఒప్పందం తనకెంతో సంతృప్తినిచ్చిందని ఆయన పేర్కొన్నారు.

"2008లో ఐపీఎల్ ప్రారంభమైనప్పుడు నేను రూ. 450 కోట్లకు ఈ ఫ్రాంచైజీని కొనుగోలు చేశాను. అప్పట్లో చాలా మంది నన్ను చూసి నవ్వారు. అదొక పనికిరాని 'వ్యానిటీ ప్రాజెక్ట్' అని విమర్శించారు. కానీ, నాటి రూ. 450 కోట్ల పెట్టుబడి నేడు రూ. 16,500 కోట్లకు పెరగడం చూస్తుంటే గర్వంగా ఉంది" అని మాల్యా రాసుకొచ్చారు. విమర్శల నుంచి రికార్డు స్థాయి విలువ వరకు ఆర్సీబీ ప్రయాణం అద్భుతమని కొనియాడిన ఆయన, "ఆర్సీబీ ఎప్పటికీ నా డీఎన్ఏలో ఒక భాగంగానే ఉంటుంది" అంటూ జట్టుపై తనకున్న మమకారాన్ని చాటుకున్నారు.

## తొలి మ్యాచ్‌కు ముందు బీసీసీఐ సంచలన నిర్ణయం.. ఈ సీజన్‌లో కీలక మార్పు




స్పోర్ట్స్ న్యూస్, 26 మార్చి (క్రాంతి న్యూస్): ఐపీఎల్ 19వ సీజన్ ప్రారంభానికి ముందు కీలక అప్‌డేట్ వెలువడింది. ఈ సీజన్ మార్చి 28న ప్రారంభం కానుంది. అయితే, టోర్నమెంట్ స్టార్ట్ అయ్యే రెండు రోజుల ముందు బీసీసీఐ సంచలన నిర్ణయం తీసుకుంది. సాధారణంగా ఐపీఎల్ తొలి మ్యాచ్‌లో ప్రారంభ వేడుక నిర్వహిస్తారు. కానీ.. ఈ సారి ఓపెనింగ్ సెర్మనీ నిర్వహించకూడదని బీసీసీఐ నిర్ణయించింది. ఆర్సీబీ, సన్‌రైజర్స్ హైదరాబాద్ మధ్య జరిగే మ్యాచ్‌కు ముందు ఎలాంటి వేడుకలూ జరగవని స్పష్టం చేసింది. ప్రతి సీజన్‌లో ఐపీఎల్ ప్రారంభ మ్యాచ్‌కు ముందు ఓ వేడుక జరుగుతుంది. ఈ వేడుకకు ప్రముఖ నటులు, గాయకులు, నృత్యకారులు ప్రదర్శన ఇస్తారు. కానీ.. ఈ సారి వీటన్నింటికీ బ్రేక్ పడనుంది. గతేడాది ఆర్సీబీ విజయోత్స వేడుకలో తొక్కిసలాట జరిగిన విషయం తెలిసిందే. అందుకే ఈ నిర్ణయం తీసుకున్నారు.

ఇదిలా ఉండగా.. ఐపీఎల్ 2025లో ఆర్సీబీ జట్టు 17 ఏళ్ల కరువును ముగించి తన మొదటి టైటిల్‌ను గెలుచుకుంది. ఈ విజయాన్ని పురస్కరించుకుని ఆర్సీబీ చిన్నస్వామి స్టేడియంలో ఒక భారీ కార్యక్రమాన్ని నిర్వహించింది. విజయోత్సవాల సమయంలో చిన్నస్వామి స్టేడియం వెలుపల తొక్కిసలాట జరిగింది. ఈ తొక్కిసలాటలో 11 మంది అమాయకులు ప్రాణాలు కోల్పోయారు. ఆ తొక్కిసలాటలో ప్రాణాలు కోల్పోయిన 11 మందికి నివాళులర్పించేందుకు ఈసారి ఆర్సీబీ ప్రారంభ మ్యాచ్‌కు ముందు ఒక నిమిషం మౌనం పాటించాలని నిర్ణయించింది. అదే సమయంలో వారి జ్ఞాపకార్థం స్టేడియంలోని 11 సీట్లు శాశ్వతంగా ఖాళీగా ఉంచనున్నారు. ఇక మరోవైపు.. ఐపీఎల్ 2026 తొలి మ్యాచ్ బెంగళూరులోని ఎం. చిన్నస్వామి స్టేడియంలో జరగనుంది. మార్చి 28న ఈ వేదికపై రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్లు తలపడనున్నాయి. ఈ సీజన్‌లో తమ టైటిల్‌ను కాపాడుకోవాలని బెంగళూరు లక్ష్యంగా పెట్టుకోగా, సన్‌రైజర్స్ హైదరాబాద్ ఈ సీజన్‌లో తమ రెండో టైటిల్‌పై కన్నేసింది.

## సన్‌రైజర్స్ అభిమానులకు బిగ్ అలర్ట్..

## ఉప్పల్ స్టేడియంలో మ్యాచ్‌కు టికెట్లు విడుదల!




స్పోర్ట్స్ న్యూస్, 26 మార్చి (క్రాంతి న్యూస్): ఐపీఎల్ 2026 సీజన్‌లో భాగంగా సన్ రైజర్స్ హైదరాబాద్ జట్టు మొదటి మ్యాచ్ ఈ నెల 28న బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో ఆడనుంది. అనంతరం రెండో మ్యాచ్ భాగ్యనగరంలో జరుగుతుంది. సన్ రైజర్స్ హోమ్ గ్రౌండ్‌లో జరిగే తొలి పోరుకు ఉప్పల్ స్టేడియం సిద్ధమైంది. సొంత గడ్డపై ఆరెంజ్ ఆర్మీ ఆడే మొదటి మ్యాచ్ కోసం ఆత్రుతగా ఎదురుచూస్తున్న అభిమానులకు సన్‌రైజర్స్ యాజమాన్యం తీపి కబురు అందించింది. ఏప్రిల్ 5వ తేదీన ఉప్పల్‌లోని రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియం లో లక్నో సూపర్ జెయింట్స్ తో తలపడనున్న మ్యాచ్‌కు సంబంధించిన టికెట్లను మార్చి 26 సాయంత్రం 5 గంటలకు విడుదల చేసారు. ఈ మేరకు సన్‌రైజర్స్ అధికారికంగా ట్విట్టర్ వేదికగా వెల్లడించింది.

అభిమానులు ఈ మ్యాచ్ టికెట్లను 'District' యాప్ ద్వారా ఆన్‌లైన్‌లో బుక్ చేసుకోవచ్చని మేనేజ్‌మెంట్ స్పష్టం చేసింది. గత సీజన్‌లో అద్భుత ప్రదర్శనతో ఆకట్టుకున్న సన్‌రైజర్స్, ఈసారి సొంత మైదానంలో ఆడే తొలి మ్యాచ్ కావడంతో టికెట్లకు భారీ డిమాండ్ ఉండే అవకాశం ఉంది. టికెట్లు విడుదలైన కొద్ది నిమిషాల్లోనే హాట్ కేకుల్లా అమ్ముడయ్యే ఛాన్స్ ఉండటంతో, ఫ్యాన్స్ అంతా సిద్ధంగా ఉండాలని క్రీడా విశ్లేషకులు సూచిస్తున్నారు. ఉప్పల్ స్టేడియంను ఆరెంజ్ మయంగా మార్చేందుకు సిద్ధంగా ఉండాలని ఆరెంజ్ ఆర్మీ సోషల్ మీడియాలో సందడి చేస్తోంది.

## రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు పేరు మార్పు!



స్పోర్ట్స్ న్యూస్, 26 మార్చి (క్రాంతి న్యూస్): ఐపీఎల్ 2026 నేపథ్యంలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుకు కొత్త ఓనర్ షిప్ వచ్చింది. అయితే ఈ నేపథ్యంలో బెంగుళూరు జట్టు పేరు మార్చుతారని సోషల్ మీడియాలో తెగ ప్రచారం జరుగుతోంది. అయితే ఈ ప్రచారానికి ఆర్సిబి యజమానులలో ఒకరైన అనన్య బిర్లా క్లారిటీ ఇచ్చారు. ఆర్సిబి పేరులో ఎలాంటి మార్పు ఉండబోదని కుండబద్దలు కొట్టి చెప్పారు. ఇక పైన కూడా పాత పేరుతో జట్టు కొనసాగుతుందని ప్రకటన చేశారు.

దీంతో బెంగళూరు అభిమానులు సంబరపడిపోతున్నారు. ఇది ఇలా ఉండగా, ఆర్సిబి జట్టును రూ.16,706 కోట్లకు ఆదిత్య బిర్లా, బ్లాక్ స్టోన్, డేవిడ్ బ్లేజర్, TOI కొనుగోలు చేశారు. మార్చి 31వ తేదీన ఆర్సిబి జట్టును టేకోవర్ చేసుకోబోతున్నారు. కాగా ఐపీఎల్ 2026 నేపథ్యంలో బెంగళూరు తన తొలి మ్యాచ్ సన్ రైజర్స్ హైదరాబాద్ తో ఆడనుంది. ఈ మ్యాచ్ చిన్న స్వామి స్టేడియం వేదికగా నిర్వహించనున్నారు.

## ఐపీఎల్ అభిమానులకు మరో గుడ్ న్యూస్



స్పోర్ట్స్ న్యూస్, 26 మార్చి (క్రాంతి న్యూస్): క్రికెట్ అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న టాటా ఐపీఎల్ 2026 రెండో దశ (సెకండ్ ఫేజ్) షెడ్యూల్‌ను భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) అధికారికంగా ప్రకటించింది. లీగ్ దశలో మిగిలి ఉన్న 50 మ్యాచ్‌ల వివరాలను ఇందులో వెల్లడించారు. రెండో దశ మ్యాచ్‌లు ఏప్రిల్ 13 నుండి మే 24, 2026 వరకు జరుగుతాయి. భారత్‌లోని మొత్తం 12 వేదికలలో ఈ మ్యాచ్‌లను నిర్వహించనున్నారు. ఏప్రిల్ 13న హైదరాబాద్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ మరియు రాజస్థాన్ రాయల్స్ మధ్య జరిగే పోరుతో ఈ దశ ఘనంగా ప్రారంభం కానుంది. ప్లే ఆఫ్స్ రేసులో నిలవడానికి జట్లు తీవ్రంగా శ్రమించనున్న ఈ దశలో కొన్ని జట్లు తమ హోమ్ మ్యాచ్‌లను వేర్వేరు నగరాల్లో ఆడనున్నాయి. లీగ్ దశ ముగిసిన తర్వాత జరిగే ప్లే ఆఫ్స్ వేదికల వివరాలను బీసీసీఐ త్వరలోనే ప్రకటించనుంది. టోర్నీ క్లైమాక్స్‌కు చేరుకుంటున్న కొద్దీ జట్ల మధ్య పోటీ మరింత ఆసక్తికరంగా మారనుంది.

# సినిమా న్యూస్

epaper.krtvnews.com

## అనుష్క శెట్టి 'కథనార్' ట్రైలర్ అప్డేట్ వచ్చేసింది




సౌత్ ఇండస్ట్రీలో స్టార్ హీరోయిన్‌గా గుర్తింపు తెచ్చుకున్న అనుష్క శెట్టి నటించిన మలయాళ చిత్రం 'కథనార్'. భారీ బడ్జెట్‌తో 3డి టెక్నాలజీతో తెరకెక్కుతోన్న ఈ సినిమాలో జైసూర్య హీరోగా కనిపించనున్నాడు. మలయాళంతో పాటు తెలుగు , తమిళం, హిందీ, ఇంగ్లీష్‌తో సహా ఏకంగా 15 భాషల్లో ప్రపంచవ్యాప్తంగా రిలీజ్ అయ్యేందుకు సిద్ధం అవుతున్న ఈ పౌరాణిక కథాశం నుంచి తాజాగా ట్రైలర్ అప్డేట్ ఇచ్చారు మేకర్స్. ఈ మేరకు 'మౌనాన్ని ఛేదించడానికి ఇంకా 5 రోజులు మాత్రమే ఉంది.. అఫీషియల్ ట్రైలర్ మార్చి 31న 13:31 గంటలకు రాబోతున్నది' అంటూ ప్రకటించారు. ప్రజెంట్ ఈ పోస్టర్ వైరల్ అవుతుండగా.. అనుష్క విధ్వంసం కోసం వెయిటింగ్ అంటూ కామెంట్స్ చేస్తున్నారు ఫ్యాన్స్.

కాగా.. రామానంద్ కథ అందిస్తున్న ఈ చిత్రానికి రోజిన్ థామస్ దర్శకత్వం వహిస్తున్నాడు. రెండు భాగాలుగా తెరకెక్కనున్న ఈ చిత్రంలో ఇది మొదటిది. 9వ శతాబ్దానికి చెందిన క్రైస్తవ మతగురువు కడమత్తత్తు కథనాత్ జీవితం ఆధారంగా రూపొందుతోన్న ఈ మూవీలో అనుష్క శెట్టి 'నీలా' పాత్రలో కనిపించనుంది. శ్రీ గోకులం మూవీస్‌పై గోకులం గోపాలన్ నిర్మిస్తున్నారు. కస్టమ్-బిల్ట్ స్టూడియోలో వర్చువర్ ప్రొడక్షన్ టెక్నాలజీని ఉపయోగించి చిత్రీకరించబడింది. ఇక ఈ సినిమాకు సంబంధించిన షూటింగ్ 2023లోనే స్టార్ట్ అయినప్పటికీ ఇప్పటివరకు విడుదలకు నోచుకోలేదు. దీంతో ఈ సినిమా రిలీజ్ కోసం ఈగర్‌గా వెయిట్ చేస్తున్నారు అనుష్క శెట్టి ఫ్యాన్స్.

## నాగబంధం రిలీజ్ డేట్ ఫిక్స్

అభిషేక్ నామా దర్శకత్వంలో తెరకెక్కుతోన్న మోస్ట్ ఎవైటెడ్ పాన్-ఇండియన్ 'నాగబంధం' మూవీ అద్భుతమైన కంటెంట్‌తో సంచలనం సృష్టిస్తోంది. ఎన్ఐకే స్టూడియోస్ బ్యానర్‌పై కిషోర్ అన్నపురెడ్డి, నిషితా నాగిరెడ్డి నిర్మించిన ఈ చిత్రంలో విరాట్ కర్ణ హీరోగా.. నభా నటేష్, ఐశ్వర్య మీనన్, రిషబ్ సాహ్నీ, జగపతి బాబు తదితరులు ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌తో భారతీయ సినిమాలో కొత్త బెంచ్ మార్క్ క్రియేట్ చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు చిత్ర బృందం. ఇదిలా ఉంటే.. ఇప్పటికే విడుదలైన టీజర్‌కు ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందన లభించగా.. ఇటీవల వచ్చిన ఫస్ట్ సింగిల్ "నమో రే" కూడా ఆడియన్స్‌ను ఆకట్టుకుంది. దీంతో సినిమాపై అంచనాలు మరింత పెరిగాయి. ఇప్పుడు ఇదే జోష్‌తో తాజాగా రిలీజ్ అప్డేట్ ఇచ్చారు మేకర్స్.




ఈ మేరకు ఓ పవర్ పోస్టర్ రిలీజ్ చేస్తూ.. 'ఎగ్జైటింగ్ అనౌన్స్‌మెంట్ వచ్చేసింది.. ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న మా పాన్-ఇండియా చిత్రం 'నాగబంధం' జులై 3, 2026న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుందని తెలియజేయడానికి మేము సంతోషిస్తున్నాము!' అని తెలిపారు. అంతే కాకుండా.. త్వరలో టీజర్ కూడా రానున్నట్లు ప్రకటించారు. ఇక ఈ చిత్రంలో గరుడ రామ్, మహేష్ మంజ్రేకర్, జయప్రకాష్, మురళీ శర్మ, అనసూయ భరద్వాజ్, బిఎస్ అవినాష్ కూడా కీలక పాత్రలు పోషిస్తున్నారు.

## పుష్ప 3పై బిగ్ అప్డేట్





ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, సుకుమార్ దర్శకత్వంలో వచ్చిన పుష్ప ప్రభంజనం సృష్టించిన సంగతి తెలిసిందే. పుష్ప, పుష్ప 2 రెండు సినిమాలు కూడా ఇండస్ట్రీని షేక్ చేశాయి. ఇక త్వరలోనే పుష్ప 3 కూడా రాబోతున్నట్లు సోషల్ మీడియాలో వార్తలు వస్తున్నాయి. దీనికి తగ్గట్టుగానే దర్శకుడు సుకుమార్ సన్నద్ధమవుతున్నట్లు కూడా తెలుస్తోంది. హైదరాబాద్ వేదికగా ఓ ప్రత్యేక ఆఫీస్ ను తీసుకొని ప్రాజెక్టు పైన వర్క్ చేస్తున్నారట సుకుమార్. అయితే ఈ నేపథ్యంలో పుష్ప 3 సినిమాలో అనుష్క శర్మ నటిస్తారని సోషల్ మీడియాలో ఓ పోస్ట్ వైరల్ గా మారింది.

తన భర్తతో కలిసి లండన్ లోనే ఉంటున్న అనుష్క శర్మ, 8 సంవత్సరాల తర్వాత మళ్లీ స్క్రీన్ పైన కనిపించేందుకు సిద్ధమవుతున్నట్లు నడుస్తోంది. అట్లీ-అల్లు అర్జున్ కాంబినేషన్ లో అనుష్క శర్మ నటిస్తుందని ముందుగా వార్తలు వచ్చినప్పటికీ, ఇప్పుడు పుష్ప 3 అంటున్నారు. ఇందులో అనుష్క శర్మకు స్పెషల్ రోల్ ఉంటుందని ప్రచారం చేస్తున్నారు. ఇందులో ఎంత మేరకు వాస్తవం ఉందో తెలియాల్సి ఉంది. కాగా పుష్ప 3 సినిమాలో విజయ్ దేవరకొండ కూడా ఓ స్పెషల్ రోల్ చేయబోతున్నట్లు ఇప్పటికే ప్రచారం జరుగుతున్న సంగతి తెలిసిందే. కాగా పుష్ప ప్రాజెక్టులో హీరోగా అల్లు అర్జున్ నటించగా, హీరోయిన్ గా రష్మిక మెరిశారు. ఈ ప్రాజెక్టులో యాంకర్ అనసూయ, సునీల్, సందడి చేయగా మొదటి సినిమాలో సమంత ఐటెం సాంగ్ చేసింది. రెండో పార్ట్ లో శ్రీ లీల స్టెప్పులు ఇరగదీసింది.

## రవితేజ 'ఇరుముడి' నుంచి స్పెషల్ పోస్టర్ రిలీజ్



హిట్, ఫ్లాప్స్‌తో సంబంధం లేకుండా వరుస చిత్రాలు చేస్తున్న మాస్ మహారాజా రవితేజ ఈ ఏడాది 'భర్త మహాశయులకు విజ్ఞప్తి'తో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. సంక్రాంతి స్పెషల్‌గా రిలీజైన ఈ చిత్రం పాజిటివ్ టాక్ సొంతం చేసుకుంది. ఈ సినిమా సక్సెస్ తర్వాత రవితేజ తన 77వ చిత్రంపై ఫోకస్ పెట్టాడు. 'ఇరుముడి' అనే పవర్‌ఫుల్ టైటిల్‌తో తెరకెక్కుతోన్న ఈ చిత్రానికి శివ నిర్వాణ దర్శకత్వం వహిస్తున్నాడు. యాక్షన్ రివేంజ్ డ్రామాగా రూపొందుతోన్న ఈ మూవీలో తండ్రి పాత్రలో రవితేజ కనిపించబోతున్నాడు. ఇప్పటికే ఇందులో నుంచి ఫస్ట్ లుక్ పోస్టర్ రిలీజ్ చెయ్యగా మంచి రెస్పాన్స్ వచ్చింది.

ఈ క్రమంలోనే తాజాగా శ్రీరామనవమి పండుగ సందర్భంగా స్పెషల్ పోస్టర్ రిలీజ్ చేశారు మేకర్స్. 'ప్రేమ, ఆప్యాయతతో ముడిపడిన ఒక తండ్రి, ముచ్చటైన కూతురి కథ' అనే క్యాప్షన్ ఇచ్చి షేర్ చేసిన ఈ పోస్టర్‌లో రవితేజ తన కూతురుతో ఎంతో సంతోషంగా ఉన్నట్లు చూపించారు. ప్రజెంట్ ఈ పోస్టర్ నెట్టింట విశేషంగా ఆకట్టుకుంటోంది. కాగా.. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి జీవి ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున్నాడు. ప్రియా భవానీ శంకర్ హీరోయిన్‌గా, సాయి కుమార్, అజయ్ ఘోస్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ డిఫరెంట్ యాక్షన్ ఎంటర్‌టైనర్ చిత్రానికి సంబంధించిన రిలీజ్ డేట్ త్వరలో ప్రకటించనున్నారు మేకర్స్.

Printed, Published and owned by ---------------------, Printed at ---------------------, H.No. 00000000, ######, #####, 3#####, ##### #####. Telangana State,
Published from ##### #####, H.No. 000000000, ##### #####, ##### #####, ##### ##### ##### #####. ##### #####, Telangana State. Editor: asfghjklqwertt, RNI. No. APTEL/0000/00000, Cell: 1234567890, 0987654321 Email: sample@company.com